# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 76, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం -03 - జూన్ - 2025


## 'జనసేన'కు జన్మ.. నాకు పునర్జన్మ ఇచ్చిన నేల తెలంగాణ



- ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల తెలంగాణ
- నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ
- మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలతో పాటు దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ

## జూన్ 2....60 ఏండ్ల తెంగాణ ప్రజల కల నిజమైన రోజు



- డల్లాస్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు: 'తెలుగు విద్యార్థులకు అండగా బీఆర్ఎస్'
- 'అసాధ్యం అనుకున్న రాష్ట్ర సాధనను ఢిల్లీ మెడలు వంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కలను కేసీఆర్ సాకారం చేశారు

## ఆర్బీఐ వద్దకు చేరని రూ. 2000 నోట్లు

ఇంకా ఎన్ని ఉన్నాయంటే?



ఇంకా ఆర్థిక వ్యవస్థలో రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు

2025 మే 31 నాటికి 98.26% నోట్లు మాత్రమే వెనక్కి

ఆర్‌బీఐ ఇష్యూ ఆఫీసుల్లో మార్చుకునేందుకు అవకాశం



### బాబుగారూ.. మీ అనుభవం ఏం నేర్పింది ఇదేనా..?

- దశాబ్దాల అనుభవానికి ఏమైంది
- ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారు
- ఈ ఏడాది పాలనలో మీరు చేసిన అప్పులు.. ఐదేళ్ల మా హయాంలో చేసిన అప్పుల మొత్తంలో 44 శాతంగా ఉంది

# జూన్ 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం

- కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పిలుపు
- ప్రస్తుతం 30.5 శాతంగా ఉన్న పచ్చదనాన్ని ఏటా 1.5 శాతం పెంచాలని లక్ష్యం



అమరావతి: రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, జూన్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు చురుగ్గా పాల్గొనాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలతో పాటు బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. "గత ఏడాది రాష్ట్రంలో మిగతా..2లో



### పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కించే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు

ప్రాజెక్ట్ ప్రతిపాదనలను కేంద్ర ముందు ఉంచనున్న రాష్ట్ర ప్రభుత్వం

కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి రాష్ట్ర అధికారుల ప్రజెంటేషన్

తెలంగాణ అభ్యంతరాలకూ సమాధానం ఇచ్చే అవకాశం

హైదరాబాద్: పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ఆర్థికశాఖ అధికారుల సమావేశం అయ్యారు. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు లక్ష్యాలు, కలిగే ప్రయోజనాలపై కేంద్ర ఆర్థిక శాఖ అధికారులకు సవివరంగా వెల్లడించారు ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి పియూష్ కుమార్ నీటిపారుదల సలహాదారు వెంకటేశ్వరరావు.. కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు లేవనెత్తిన సందేహాలకు ఏపీ అధికారులు సమాధానాలు ఇచ్చారు. అయితే, పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర సర్కార్ ముందుకు ఏపీ ప్రభుత్వం మిగతా..2లో



### కొల్లేరు ప్రజల సమస్యకు మానవీయ కోణంలో పరిష్కారం: సీఎం చంద్రబాబు

- కొల్లేరు అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- పర్యావరణపరంగా కొల్లేరు కీలకమైన సరస్సు అని వెల్లడి
- అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు



### తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్ కృషి

- తెలంగాణపై దేశంలోని అన్ని రాష్ట్రాల చూపు ఉండేలా చేశాం
- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకుని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను తీసుకొచ్చాం
- కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తున్నాం

ఖమ్మం: తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఎందరో అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణపై దేశంలోని అన్ని రాష్ట్రాల చూపు ఉండేలా చేశామని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన మిగతా..2లో

## పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం

- ★ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా
- ★ "తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మహిళలు మూలస్తంభాలు
- ★ ఏడాదిలోపే రుణమాఫీ చేశాం
- ★ తెలంగాణ విప్లవాత్మక నిర్ణయంతో కేంద్రంలో కదలిక
- ★ 9 మంది ఉద్యమకారులకు నగదు బహుమతి అందజేసిన సీఎం



హైదరాబాద్: రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

మహిళలకు క్యూఆర్ కోడ్.. ఉచితంగా వైద్యపరీక్షలు

"తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మహిళలు మూలస్తంభాలు. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వారికి రూ.21వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చాం. పాఠశాలల నిర్వహణ మహిళలకే అప్పగించాం. రుణాలిచ్చి బస్సులు కొనుగోలు చేయించాం. మహిళా సంఘాల బస్సులను ఆర్టీసీకి అద్దెకు తీసుకుని వాళ్లకి ఆదాయం కల్పిస్తున్నాం. క్యూఆర్ కోడ్ కార్డు ఇచ్చి మిగతా..2లో



### హైదరాబాద్-కితాక్యూషు మధ్య విమాన కనెక్టివిటీకి ప్రయత్నిస్తున్నాం

- జపాన్‌లోని కితాక్యూషు సిటీ మేయర్ కజుహిసా, జపాన్ బృందంతో ఐటీసీ కాకతీయలో సీఎం సమావేశం
- తెలంగాణ, కితాక్యూషు పరస్పర సహకార ఒప్పందంపై చర్చలు
- "ప్రపంచ భాగస్వామ్యంతో రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకెళ్తున్నాం

## 'అమరవీరుల మీద ఒట్టు.. తెలంగాణను అభివృద్ధి చేస్తాం'

- తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు
- రెండు పార్టీలు తెలంగాణ నిధులను దుర్వినియోగం చేశాయి
- కేసీఆర్ నీళ్ల పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు
- తెలంగాణను 10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు
- ఇది కాంగ్రెస్ నేతలు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ పాపం కాదా!.



హైదరాబాద్: తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రెండు పార్టీలు తెలంగాణ నిధులను దుర్విని యోగం చేశాయని మండి పడ్డారు. కేసీఆర్ నీళ్ల పేరుతో నిధులు దుర్వినియోగం చేశార ని అన్నారు. మిగతా..2లో

## కాళేశ్వరం నోటీసులు.. కేసీఆర్ కీలక నిర్ణయం

- జూన్ 5వ తేదీన తమ ఎదుట విచారణకు హాజరు కావాలని కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు జారీ
- ఆ తేదీన విచారణకు రాలేనని.. బదులుగా మరో తేదీని కేటాయించాలని ఆయన ఇప్పుడు కమిషన్‌కు బదులు ఇవ్వబోతున్నారట!
- ఇతర కార్యక్రమాలు ఉండడంతో విచారణకు రాలేనని, కావాలంటే ఈ నెల 11వ తేదీన హాజరవుతానని ఆయన లేఖలో ప్రస్తావిస్తారని తెలుస్తోంది

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యే విషయంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ



ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కీలక నేతలతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావుతో పలు దఫాలుగా ఇప్పటికే చర్చలు జరిపారు. అయితే ఆయన విచారణకు హాజరవుతారని పార్టీ ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలో.. ఇప్పుడు విచారణకు మరింత గడువు మిగతా..2లో

# మావోయిస్టులకు భారీ షాక్...
# 2.5 టన్నుల పేలుడు పదార్థాలు స్వాధీనం

ఒడిశా–ఝార్ఖాండ్: ఒడిశా–ఝార్ఖాండ్ సరిహద్దుల్లో మావోయిస్టులు భారీ విధ్వంసానికి పన్నిన కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. మావోయిస్టులు దాచిపెట్టిన సుమారు 2.5 టన్నులకు పైగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. ఈ భారీ ఆపరేషన్‌లో ఒడిశా రాష్ట్ర స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ (ఎస్ఓజీ), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), ఝార?ండ్ ఎలైట్ జాగ్వార్ ఫోర్స్, సుందర్‌గఢ్ డిస్ట్రిక్ట్ వాలంటరీ ఫోర్స్ (డీవీఎఫ్) కు చెందిన భద్రతా సిబ్బంది పాల్గొన్నారు. ఈ పేలుడు పదార్థాలను ఒక రాతి క్వారీకి తరలిస్తున్న సమయంలో మావోయిస్టులు వాటిని దోచుకున్నారన్న పక్కా సమాచారంతో ఈ ఉమ్మడి ప్రత్యేక ఆపరేషన్‌ను చేపట్టారు. ఈ పేలుడు పదార్థాలు మావోయిస్టుల చేతిలో ఉంటే తీవ్ర కల్లోలం సృష్టించే ప్రమాదం ఉందని భావించిన భద్రతా దళాలు, మే 28వ తేదీన ఈ సెర్చింగ్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఐదు రోజుల పాటు అటవీ ప్రాంతంలో జల్లెడ పట్టిన బలగాలు, చివరకు మావోయిస్టులు రహస్యంగా నిల్వ ఉంచిన 2.5 టన్నుల పేలుడు పదార్థాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నాయి. అయితే, ఈ సెర్చింగ్ ఆపరేషన్ సమయంలో భద్రతా దళాలకు మావోయిస్టులు ఎవరూ తారసపడలేదు. దీనితో ఎటువంటి ఎదురుకాల్పులు జరగకుండానే ఈ ఆపరేషన్ ప్రశాంతంగా ముగిసింది. స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను భారీ భద్రత నడుమ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

# ఆర్బీఐ వద్దకు చేరని రూ. 2000 నోట్లు
## ఇంకా ఎన్ని ఉన్నాయంటే?

ఢిల్లీ: ఆర్బీఐ రూ.2000 కరెన్సీ నోట్లను మార్కెట్ నుంచి ఉపసంహరించుకున్నప్పటికీ, అవి ఇంకా పూర్తి స్థాయిలో వెనక్కి రాలేదు. ఆర్థిక వ్యవస్థలో ఇప్పటికీ వేల కోట్ల రూపాయల విలువైన రెండువేల నోట్లు ఉన్నాయని ఆర్బీఐ తాజాగా వెల్లడించింది. రిజర్వ్ బ్యాంక్ తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 2025 మే 31 నాటికి ఇంకా రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ప్రజల వద్దే ఉన్నాయని తేలింది. 2023 మే 19న రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆనాటికి చలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో ఇప్పటికే 98.26 శాతం తమ వద్దకు తిరిగి వచ్చాయని ఆర్‌బీఐ తెలిపింది. వాస్తవానికి, ఈ నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవడానికి లేదా డిపాజిట్ చేయడానికి ప్రభుత్వం 2023 అక్టోబర్ 7వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఆ గడువు ముగిసిన తర్వాత, అంటే 2023 అక్టోబర్ 9వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను మార్చుకోవడానికి లేదా తమ ఖాతాల్లో జమ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. వ్యక్తులు లేదా సంస్థలు నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తాన్ని జమ చేసుకునే వెసులుబాటు కల్పించింది.

## భారీగా పేలిన అగ్నిపర్వతం..
# పరుగులు పెట్టిన పర్యాటకులు..!

ఇటలీ: ఇటలీలోని సిసిలీ తూర్పు తీరంలో ఉన్న ప్రసిద్ధ మౌంట్ ఎట్నా అగ్నిపర్వతం మళ్లీ భారీగా పేలింది. అగ్నిపర్వతం ఒక్కసారిగా బద్దలవడంతో, పెద్ద మొత్తంలో బూడిద మేఘాలు ఆకాశంలో ఏర్పడ్డాయి. పేలిన అగ్ని పర్వతం అగ్నిని, బూడిదను పొగలను వెదజల్లుతూ సమీప ప్రాంతాలను కమ్మేసింది. ఈ ఘటన జరిగిన సమయంలో పర్వతం వద్ద ఉన్న పర్యాటకులు భయంతో పరుగులు పెట్టారు. పక్కనుంచి బూడిద మేఘం విరుచుకుపడుతుండగా తమ ప్రాణాల కోసం పరుగులు తీస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు భయంతో పారిపోతుండగా, మరికొందరు శాస్త్రజ్ఞులు మాత్రం ఆకాశాన్ని చీల్చే బూడిద మేఘాలను ఫోటోలు, వీడియోలు తీసేందుకు ప్రయత్నించారు. అగ్నిపర్వతం బద్దలివ్వడంతో ఏర్పడిన బూడిద మేఘం సమీప పట్టణాలు, గ్రామాలపై విస్తరించింది. రోడ్లు, ఇళ్ళ పైకప్పులు బూడిదతో కమ్ముకుపోయాయి. ప్రజలకు మాస్కులు ధరించమని అధికారులు సూచించగా.. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. వోల్కానిక్ యాష్ అడ్వైజరీ సెంటర్ టూలూస్ మొదట్లో రెడ్ అలర్ట్ జారీ చేసినా, ప్రస్తుతం దాన్ని ఆరెంజ్ హెచ్చరికగా తగ్గించింది. మౌంట్ ఎట్నా 3,300 మీటర్ల ఎత్తులో ఉండే యూరోప్ లో అత్యంత చురుకైన అగ్నిపర్వతాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఇటలీ జియోఫిజిక్స్ అండ్ వోల్కనాలజీ సంస్థ వెల్లడించిన సమాచారం ప్రకారం గత కొన్ని గంటలుగా మౌంట్ ఎట్నా వరుసగా బూడిద వెదజల్లుతున్నట్లు తెలిపింది. ఇదే తరహాలో బూడిద, వాయువులు ఇంకా ఎగసిపడతాయనే భయం ఉంది. మౌంట్ ఎట్నా గత ఐదేళ్లుగా చురుకుగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. బూడిద దట్టంగా ఉండటంతో ప్రజలకు ఆరోగ్య ప్రమాదం ఏర్పడే అవకాశముండటంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.

## జూన్ 2....60 ఏండ్ల తెంగాణ ప్రజల కల నిజమైన రోజు

డల్లాస్: అమెరికాలో ఇబ్బంది పడుతున్న తెలుగు రాష్ట్రాల విద్యార్థుల కోసం బీఆర్ఎస్ లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామని, విద్యార్థులకు అండగా ఉంటామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించారు. టెక్సాస్ స్టేట్‌లోని డల్లాస్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని ప్రసంగించారాయన. డల్లాస్ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో కేటీఆర్ మాట్లాడుతూ..'అసాధ్యం అనుకున్న రాష్ట్ర సాధనను ఢిల్లీ మెడలు వంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కలను కేసీఆర్ సాకారం చేశారు. మూడేళ్లలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు. 2001లో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ స్వరాష్ట్ర సాధన కలగన్నాడు. మహాత్మా గాంధీ, అంబేద్కర్, మార్టిన్ లూథర్ కింగ్ లాంటి మహనీయుల స్ఫూర్తితో సకల జనులను ఏకం చేసి ఉద్యమాన్ని నడిపించాడు. తెలంగాణ ప్రజల కలను కేసీఆర్ నెరవేర్చారు. .. నిన్నటి వరకు తెలుగు వాళ్ళకి రెండు రాష్ట్రాలే ఉన్నాయి అనుకున్నాను.. కానీ నాకు నిన్ననే అర్థం అయింది మనకి రెండు కాదు మూడు రాష్ట్రాలు ఉన్నాయని.. అది టెక్సాస్‌లో ఉంది. అమెరికాలో ఇబ్బంది పడుతున్న తెలుగు రాష్ట్రాల విద్యార్థుల కోసం బీఆర్ఎస్ లీగల్ సెల్ ఏర్పాటు చేస్తాం. విద్యార్థులకు అండగా బీఆర్ఎస్ ఉంటుంది' అని కేటీఆర్ హామీ ఇచ్చారు.

## 'జనసేన'కు జన్మ.. నాకు పునర్జన్మ ఇచ్చిన నేల తెలంగాణ

అమరావతి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. తనలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల తెలంగాణ అని పేర్కొన్నారు. "జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల.. నాకు పునర్జన్మను ఇచ్చిన నేల.. నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల.. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ. మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలతో పాటు దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నాను" అని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

## బాబుగారూ.. మీ అనుభవం ఏం నేర్పింది ఇదేనా..?

గుంటూరు: చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ.. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య చేశారు. దశాబ్దాల అనుభవానికి ఏమైందని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఏపీ ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చటంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు గారూ.. దశాబ్దాల మీ అనుభవానికి ఏమైంది?. రాజకీయానుభవంతో పాటు ముఖ్యమంత్రిగా పని చేసి పాలనను లోతుగా అర్థం చేసుకున్నానని మీరే తరచూ చెబుతుంటారు కదా. కానీ, ఆ అనుభవం ఈ ఏడాదిగా ఏం రాష్ట్రానికి ఏం ఇచ్చింది?. కేవలం ఈ ఏడాది పాలనలో మీరు చేసిన అప్పులు.. ఐదేళ్ల మా హయాంలో చేసిన అప్పుల మొత్తంలో 44 శాతంగా ఉంది. ఒకవైపు వాస్తవం ఇలా ఉంటే.. మరోవైపు ఈ ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం జాడే లేదు. మీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేదనే వాస్తవాలను కాగ్, మోస్పి గణాంకాలే చెబుతున్నాయి" అంటూ ఒక పోస్ట్ చేశారాయన.

# కాళేశ్వరం నోటీసులు..
# కేసీఆర్ కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి



ఈ క్రమంలో.. ఇప్పుడు విచారణకు మరింత గడువు కోరే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. జూన్ 5వ తేదీన తమ ఎదుట విచారణకు హాజరు కావాలని కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ తేదీన విచారణకు రాలేనని.. బదులుగా మరో తేదీని కేటాయించాలని ఆయన ఇప్పుడు కమిషన్‌కు బదులు ఇవ్వబోతున్నారట!. ఇతర కార్యక్రమాలు ఉండడంతో విచారణకు రాలేనని, కావాలంటే ఈ నెల 11వ తేదీన హాజరవుతానని ఆయన లేఖలో ప్రస్తావిస్తారని తెలుస్తోంది.

కాళేశ్వరం కమిషన్ విచారణకు రాలేనని లేఖ రాయనున్న కేసీఆర్

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కాళేశ్వరం కమిషన్ ఇప్పటికే ప్రాజెక్టు కోసం పని చేసిన ముఖ్య అధికారులను ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులు అందజేసింది కూడా.

# పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం




మూడవ పేజి తరువాయి

క్యూఆర్ కోడ్ కార్డు ఇచ్చి మహిళలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయించే పథకాన్ని తీసుకొస్తాం.

ఏడాదిలోపే రుణమాఫీ చేశాం

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజాప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రూ.2లక్షలలోపు రుణాలను మాఫీ చేశాం. ఆ పథకం కింద రైతుల ఖాతాల్లో రూ.26వేల కోట్లు జమ చేశాం. సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రాష్ట్రంలో సన్నవడ్ల సాగు గణనీయంగా పెరిగింది. ఇవాళ రూ.2.75 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం ఉత్పత్తి అవుతోంది. రైతుల భూములపై వివాదాలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం. అందుకే భూభారతి తీసుకొస్తున్నాం.

తెలంగాణ విప్లవాత్మక నిర్ణయంతో కేంద్రంలో కదలిక

ఉద్యోగ నియామకాల్లో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ వారి విశ్వాసాన్ని పొందాం. సివిల్స్‌కు ఎంపికైన వారికి ప్రోత్సాహకంగా రూ.లక్ష అందజేస్తున్నాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. గురుకుల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో ఉండాలనేది మా ప్రభుత్వ ఉద్దేశం. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. రూ.200 కోట్లతో ఆయా చోట్ల భవన నిర్మాణాలు చేపట్టాం. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాన్ని ప్రక్షాళన చేశాం. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచాం. ఉస్మానియా ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10లక్షలకు పెంచాం. వందేళ్లలో జరగని కులగణను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఈ విప్లవాత్మక నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోనూ కదలిక వచ్చింది. వచ్చే జనగణనలో కులగణన కూడా చేర్చుతామని కేంద్రం ప్రకటించింది" అని సీఎం వివరించారు.

9 మంది ఉద్యమకారులకు నగదు బహుమతి అందజేసిన సీఎం

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తొమ్మిది మందికి రూ.కోటి నగదును సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఉద్యమ



సమయంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు సాహితీవేత్తలకు నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో సీఎం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎక్కా యాదగిరిరావు, అందెశ్రీ, సుద్దాల అశోక్‌తేజ, జయరాజు, పాశం యాదగిరికి నగదు పురస్కారాన్ని అందించారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి తరఫున వారి కుటుంబసభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరఫున ఆయన కుమార్తె పురస్కారాన్ని స్వీకరించారు.





## జూన్ 5న కోటి మొక్కలు
# నాటే కార్యక్రమం

మొదటి పేజి తరువాయి

"గత ఏడాది రాష్ట్రంలో పచ్చదనం 29 శాతం ఉండగా, ఈ ఏడాది అది 30.5 శాతానికి పెరిగింది. ఇది హర్షణీయం," అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంత విస్తరణతో కలిపి 2033 నాటికి పచ్చదనాన్ని 37 శాతానికి, 2047 నాటికి 50 శాతానికి చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి ఏటా కనీసం 1.5 శాతం మేర పచ్చదనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలని, అప్పుడే రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో కళకళలాడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సీఆర్డీఏ పరిధిలోని అటవీ ప్రాంతంతో సహా మొత్తం పచ్చదనంపై శాటిలైట్ల సహాయంతో స్పష్టమైన సమాచారం సేకరించాలని, నాటిన ప్రతీ మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు, అవసరమైతే సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం తీసుకునేలా ఒక విధానాన్ని రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను జపాన్ మియావకీ పద్ధతిలో అభివృద్ధి చేసి, రాబోయే మూడేళ్లలో స్పష్టమైన ఫలితాలు కనిపించాలని చంద్రబాబు అధికారులకు తెలిపారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రాన్ని హరిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

# 'అమరవీరుల మీద ఒట్టు.. తెలంగాణను అభివృద్ధి చేస్తాం'

మొదటి పేజి తరువాయి




కేసీఆర్ నీళ్ల పేరుతో నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు. నాడు రేవంత్ రెడ్డి.. సోనియా గాంధీని తెలంగాణ దెయ్యం అన్నారు.. ఆయనకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వగానే దేవత అంటున్నారు అని ఘాటు విమర్శలు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలను నెరవేరుస్తాం. తెలంగాణను 10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. ఇది కాంగ్రెస్ నేతలు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ పాపం కాదా!. తెలంగాణకు పట్టిన శని బీఆర్ఎస్, కాంగ్రెస్. దోపిడీ, దగా, మోసం చేయడంలో దొందుదొందే. తెలంగాణను దోచుకుంటున్న పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్. తెలంగాణను రక్షించుకోవాల్సిన అవసరముంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను పాతర వేయాల్సిందే. తెలంగాణను అభివృద్ధి చేయాల్సిన బాధ్యతను బీజేపీ తీసుకుంటుంది. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు తెలంగాణ నినాదానికి కట్టుబడిన పార్టీ బీజేపీ. తెలంగాణ ఉద్యమానికి కొంతమంది వెన్నుపోటు పొడిచారు. కేసీఆర్ నీళ్ల పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు. తెలంగాణ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నప్పటికీ తెలంగాణ కోసం ఇతర పార్టీలతో కలిసి పోరాటం చేసింది. 11 ఏళ్ల పాలన తర్వాత తెలంగాణ ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. బంగారు తెలంగాణ ఎక్కడ?. కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తా అన్నారు. ఆయన కుటుంబం మాత్రం అయ్యింది. ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలా దోచుకున్నారు. నాడు దెయ్యం.. నేడు దేవత అయ్యిందా?. నాడు రేవంత్ రెడ్డి.. సోనియా గాంధీని తెలంగాణ దెయ్యం అన్నారు. ఆయనకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వగానే దేవత అంటున్నారు. సకల జనుల సమ్మె పేరుతో ఉద్యమించిన వారి మీద, అమరవీరుల మీద ఒట్టేసి చెబుతున్నాను. తెలంగాణను అభివృద్ధి చేసి చూపిస్తాం' అని హామీ ఇచ్చారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ..'రాజ్‌నాథ్ సింగ్ హైదరాబాద్‌కు వచ్చి తెలంగాణకు సపోర్ట్ చేశారు. సుష్మా స్వరాజ్ తెలంగాణ బిడ్డలారా చనిపోకండి మీకు అండగా నేను ఉన్నాను అని భరోసా ఇచ్చారు. ఇంకా రాజకీయం చేయొద్దు పిల్లలు చనిపోతున్నారు బిల్లు పెట్టండి అని చెప్పింది బీజేపీనే. ఈ నీళ్ళు, నిధులు, నియామకాల కోసం యువకులు పోరాటం చేశారు. కానీ, తెలంగాణ కాంగ్రెస్ నేతృత్వంలో తిరోగమన దిశలో తెలంగాణ పోతుంది. తెలంగాణ తన గొప్పదనం చాటి చెప్పాలంటే బీజేపీతోనే సాధ్యం' అని అన్నారు.

## తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా
# నిలిపేందుకు సీఎం రేవంత్ కృషి

మొదటి పేజి తరువాయి



ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భట్టి విక్రమార్క మాట్లాడారు. "తెలంగాణ ఆవిర్భవించి నేటితో 11 ఏళ్లు పూర్తయింది. రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకుని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను తీసుకొచ్చాం. కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తున్నాం. మధిర నియోజకవర్గం బోనకల్ మండలాన్ని రెండో పైలట్ మండలంగా తీసుకున్నాం. రెవెన్యూ శాఖను పటిష్ఠం చేసేందుకు ప్రతి గ్రామానికి పరిపాలనాధికారిని నియమిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. ఆడబిడ్డల ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించాం. ప్రస్తుత యాసంగికి బోనస్ చెల్లించనున్నాం. బాలిక పుట్టడం అదృష్టంగా భావించాలని 'మా పాప.. మా ఇంటి మణిదీపం' అనే కార్యక్రమాన్ని చేపట్టాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నాం. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు రానున్నాయి. రింగ్ రోడ్డుకు చర్యలు చేపట్టాం. మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణం చేపడుతున్నాం" అని భట్టివిక్రమార్క వివరించారు.

## పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కించే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు

మొదటి పేజి తరువాయి

పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర సర్కార్ ముందుకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు తీసుకెళ్లింది. రూ.81 వేల కోట్లతో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదినలు చేస్తోంది. ఈ ప్రాజెక్టుతో రైతులు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర ఆర్థిక, నీటి పారుదల శాఖ అధికారులు కేంద్రానికి వివరించారు. మరోవైపు, గత నెలలో జరిగిన సమావేశాల్లో ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను ప్రధాని, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు తెలిపారు. సీఎం ప్రతిపాదనలపై పూర్తి వివరాలు ఇవ్వాలని గతంలో కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్ సేత్‌కు ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాజెక్టు సమగ్ర వివరాలను కేంద్ర ఆర్థిక శాఖకు అందిజేస్తున్నారు. ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణ, ప్రజలకు వచ్చే లాభనష్టాలను వివరించారు.

## కొల్లేరు ప్రజల సమస్యకు మానవీయ కోణంలో పరిష్కారం

అమరావతి: పర్యావరణపరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో నేడు సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు. కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టుదలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు.

కాలుష్య ప్రక్రియకు అడ్డుకట్ట పడాలి

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళుతున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే ప్రక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి. నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలి" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... "కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు అధికారులు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

## చంద్రబాబు చెప్పుకునే అనుభవం
## రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదు: జగన్ విమర్శలు

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు తన దశాబ్దాల అనుభవం, పాలనాదక్షత గురించి గొప్పలు చెప్పుకుంటారని, కానీ ఆ అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదని విమర్శించారు. తమ ఐదేళ్ల పాలనలో చేసిన మొత్తం అప్పులో 44 శాతానికి సమానమైన రుణాన్ని ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఏడాది కాలంలోనే తీసుకుందని ఆరోపించారు. ఈ ఏడాది కాలంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి గానీ, సంక్షేమ కార్యక్రమాలు గానీ చేపట్టకుండానే ఇంత భారీగా అప్పులు చేయడంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ఆర్థిక నిర్వహణలో అసమర్థత కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని జగన్ పేర్కొన్నారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్), జాతీయ గణాంక కార్యాలయం (ఎంఓఎస్‌పీఐ) విడుదల చేసిన గణాంకాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఈ గణాంకాలు ప్రస్తుత ప్రభుత్వ అసమర్థ ఆర్థిక విధానాలను స్పష్టం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో ఆర్థిక లోటు గతంలో 4.08 శాతం ఉండగా, అది ఇప్పుడు 5.12 శాతానికి పెరిగిపోయిందని తెలిపారు. అదేవిధంగా, జీఎస్‌డీపీలో రెవెన్యూ లోటు 2.65 శాతం నుంచి ఏకంగా 3.61 శాతానికి ఎగబాకిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా మహమ్మారి వంటి ఎలాంటి ప్రతికూల పరిస్థితులు లేనప్పటికీ, రాష్ట్ర అప్పులు జీఎస్‌డీపీలో ఏకంగా 35.64 శాతానికి చేరడం ఆందోళనకరమని అన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం సమీకరించిన రుణాలలో కేవలం 23.49 శాతం మాత్రమే మూలధన వ్యయం కోసం కేటాయించారని, తమ హయాంలో ఇది 33.25 శాతంగా ఉండేదని జగన్ గుర్తుచేశారు. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని జగన్ ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, లేకపోతే రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## హైదరాబాద్-కితాక్యూష మధ్య
# విమాన కనెక్టివిటీకి ప్రయత్నిస్తున్నాం



హైదరాబాద్: కితాక్యూష నగరం ఎకో–టౌన్ మోడల్‌తో చాలా ప్రేరణ పొందినట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్‌లోని కితాక్యూష సిటీ మేయర్ కజుహిసా, జపాన్ బృందంతో ఐటీసీ కాకతీయలో సీఎం సమావేశమయ్యారు. తెలంగాణ, కితాక్యూష పరస్పర సహకార ఒప్పందంపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ప్రపంచ భాగస్వామ్యంతో రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకెళ్తున్నాం. కితాక్యూష నగర అభివృద్ధి తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. తెలంగాణ–కితాక్యూష సహకార ఒప్పందం జరగడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం మూసీ నది అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టుపై మా దృష్టి ఉంది. రాష్ట్ర యువతకు నైపుణ్య కల్పించడం మా ప్రాధాన్యత. హైదరాబాద్–కితాక్యూష మధ్య విమాన కనెక్టివిటీకి ప్రయత్నిస్తున్నాం " అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## వయోవృద్ధులకు - దివ్యాంగులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలి.



నంద్యాల రిపోర్టర్ /మోహన్ (శుభోదయం న్యూస్): వయోవృద్ధులకు మరియు దివ్యాంగులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని డిసిబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి ఆధ్వర్యంలో స్థానిక నంద్యాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సి.విశ్వనాథ్ కి వినతిపత్రం అందజేశారు.రేషన్ షాపుల ద్వారా రేషన్ సరుకులు డీలర్ల ద్వారా అందించే విధంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్ల ద్వారా ఇంటింటికీ వెళ్లి వయోవృద్ధులకు మరియు దివ్యాంగులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని, ఆయా వార్డు మరియు గ్రామ సచివాలయాల అడ్మిన్ల పర్యవేక్షణలో వీఆర్వోల సహకారంతో నిర్లక్ష్యం వహించకుండా అర్హులైన అందరికీ న్యాయం చేయాలని డిసిబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి స్థానిక నంద్యాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సి.విశ్వనాథ్ కి వినతిపత్రం అందజేశారు.స్పందించిన ఆర్డీవో సి. విశ్వనాథ్ అర్హులైన వయోవృద్ధులకు మరియు దివ్యాంగులకు రేషన్ డీలర్ల ద్వారానే ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి వెళ్లి సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సభ్యులు బాలా తిమ్మయ్య, అబ్దుల్ హమీద్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో లాభసాటి వ్యవసాయం



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ "ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావుబొమ్ములూరులో ఘనంగా జరిగిన "వికసిత కృషి సంకల్ప అభియాన్" సదస్సుకృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బొమ్ములూరు గ్రామంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల వారి సహకారంతో కేంద్ర ప్రభుత్వం 700 జిల్లాల్లో శాస్త్రీయ బృందాల భాగస్వామ్యంతో నూతన సాంకేతిక మరియు ప్రభుత్వ పథకాలపై సమాచారం ఇచ్చే



నిమిత్తం ఈరోజు ఉదయం మండలంలోని ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులతో "వికసిత కృషి సంకల్ప అభియాన్" సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో అతిథిగా పాల్గొన్న ఆదర్శ రైతు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రైతు దేశానికి అన్నదాత, చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వంలో కేవలం సాగుచేసే వ్యక్తిగా కాక, సాంకేతికతను ప్రోత్సహిస్తూ విజ్ఞాన రైతుగా రూపొందాడని, డ్రోన్ సర్వేలు, సోలార్ పంపుల ప్రోత్సాహం, ఆధునిక నీటి పారుదల విధానాలు, మైక్రో ఇరిగేషన్ రైతు జీవితంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయని, స్మార్ట్ ఫోన్ల ద్వారా మార్కెట్ ధరలు, వాతావరణ వివరాలు, ప్రభుత్వ సహాయ పథకాల సమాచారం రైతు చేతికి చేరిందన్నారు. రైతు సంక్షేమమే పరమావధిగా సాంకేతిక పరిజ్ఞానంతో లాభసాటి వ్యవసాయం లక్ష్యంగా పనిచేయటం ఎన్.డి.ఎ. ప్రభుత్వం విధానమని, 2025-26 వ్యవసాయ బడ్జెట్లో 48వేల కోట్లు కేటాయించి చంద్రన్న ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి, ఆర్థిక భద్రతకు పునాదులు వేసిందని అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ప్రతియేటా రు.20,000 లు పెట్టుబడి సహాయం అందించేందుకు బడ్జెట్లో 9,400 కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. బాపులపాడు ప్రాంతంలో ఆయిల్ పామ్ ఎక్కువగా సాగు చేస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ కు ఇస్తున్న రాయితీలను రైతులకు క్షేత్ర స్థాయిలో ఉద్యనవన అధికారులు తెలియజేయాలన్నారు. సమావేశంలో పాల్గొన్న ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డా।। డి.సుధారాణి మాట్లాడుతూ సస్యపోషణ, సస్యరక్షణ సాంకేతికంగా చేపట్టటం ద్వారా పురుగు మందుల అవశేషాలు లేకుండా పంట ఉత్పత్తులను సాగు చేయవచ్చని, ఘంటసాల కె.వి.కె. ద్వారా రైతులకు ఇచ్చే సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం మీద కృష్ణాజిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. పార్ధసారధి, పామాయిల్ పంటమీద డా? కళ్యాణ బాబు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, పామాయిల్ ప్రముఖ రైతు నాయకులు మూల్పూరి ధనకోటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో బొమ్ములూరు సర్పంచ్ కాటూరి విజయభాస్కర్, మండల టి.డి.పి. అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, మండల రైతు నాయకులు తుమ్మల బ్రహ్మాజీరావు, కొల్లి వెంకట లక్ష్మీనారాయణ, పుసులూరి లక్ష్మీనారాయణ, కొల్లి సత్య నారాయణ, వేగే కృష్ణా రావు బాపులపాడు మండల వ్యవసాయ అధికారి జె. భవాని, హార్టికల్చర్ అధికారి ఇ. హరిచంద్, డాక్టర్ వి.మంజువాణి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి : బి సురేష్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 3 (శుభోదయం న్యూస్) : అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి వారికి ఒక గూడును నెలకొల్పాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ డిమాండ్ చేశారు సోమవారం అనంతపురంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద ఆయన ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా బి సురేష్ మాట్లాడుతూ నగరంలో వివిధ ప్రాంతాలలో అద్దె గృహాలల్లో నివసించుచున్న నిరుపేదలు ఇంటి అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే ఇండ్ల పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసనను తెలిపిన తర్వాత ఆర్డిఓ కేశవ నాయుడు కి మెమోరాండం జరిగినది . జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చి చిన్నచిన్న కూలి పనులు చేసుకుని బతుకుతున్న నిరుపేదలు ఇంటి అద్దెలు పిల్లల స్కూల్ ఫీజులు ఆరోగ్య ఖర్చులు తదితర వాటికి వచ్చిన సంపాదనలో ఖర్చుపెట్టలేక అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.




ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారం , మేనిఫెస్టోలో అర్హులైన నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పక్క గృహాలను తాము అధికారంలోకి వస్తేనే వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఈనెల 12 తారీకు వస్తే సంవత్సరం అవుతున్న ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు పరచకుండా కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది. ఇంకా సూపర్ సిక్స్ పథకాలను అమలు పరుస్తామని వీటి ద్వారా పేదలు అభివృద్ధి చెందుతారని అనేక హామీలు ఇచ్చి ఎన్నికలలో అత్యధిక ఎంపీ సీట్లను ఎమ్మెల్యే సీట్లను దక్కించుకున్నది. కానీ అధికారంలోకి వచ్చిన ఒక్క హామీని కూడా అమలు పరచకుండా ప్రజలను నిలువునా మోసం చేయడం జరుగుతున్నది. రాయలసీమ ప్రాంత అభివృద్ధికి నిధులను కేటాయించకుండా రాజధాని నిర్మాణానికి పోలవరానికి నిధులను కేటాయిస్తూ రాయలసీమ పట్ల తీవ్ర వివక్ష చూపడం జరుగుతున్నది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గతంలో విపరీతంగా అప్పులు చేస్తున్నదని దీనివలన మరో శ్రీలంకను చేస్తున్నదని తీవ్రంగా వ్యతిరేకించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కంటే ఎక్కువ అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల కేంద్రకంగా చేస్తూ ప్రజల మీద అధిక పన్నులను వేయడం జరుగుతున్నది . దీని మీద ఇప్పటికే ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మీద రావడం జరుగుతున్నది . ఐ ఎఫ్ టి యు నగర కార్యదర్శి ఎర్రి స్వామి, అధ్యక్షులు దావీద్,కుమార్,ఉదయ్ తదితరులు మాట్లాడం జరిగినది . ఈ కార్యక్రమంలో మాబు, నరసప్ప, రామిరెడ్డి, తిరుపాలు, నాగభూషణం, రత్నమ్మ, సరోజమ్మ, జయమ్మ, నల్లప్ప ఓబులయ్య ఈశ్వరయ్య తదితరులు పాల్గొనడం జరిగింది .

## టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలపై ఎనలేని భారాలను మోపుతున్నది సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబురావు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 3 (శుభోదయం న్యూస్) : టిడిపి కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్న రాష్ట్ర ప్రజల నుఇబ్బందులు గురి చేసిందని ప్రజలకు వినలేని భారాన్ని మోపిందని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబురావు ఆగ్రహం వ్యక్తం చేశారు సోమవారం స్థానిక సంస్థలపై మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూటిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజల పైన ఎటువంటి భారాలు మోపము అని చెప్పి మోయలేన భారాన్ని మా మీద మోపుతున్నారు ఆస్తి పన్ను ఇప్పటికే ప్రతి సంవత్సరం 15% పెరుగుతూనే ఉంది అది కాదని ఇప్పుడు మరి కొత్తగా 20% పన్ను పెంచుకోవడానికి ఇంటింటికి సర్వే చేయడానికి మున్సిపాలిటీ మరియు సచివాలయం అధికారులు ఇళ్ల దగ్గరకొచ్చి కొలతలు వేస్తున్నారు మా సంపాదనంతా ఇళ్ల పన్నులు కట్టడానికే సరిపోతా ఉంది మరీ అద్దె ఇళ్లలో ఉన్న వారైతే ఇండ్ల అద్దెలు పెంచితే మేము ఎలా కట్టాలి మేము ఎలా బ్రతకాలి మరో పక్క విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగిపోయాయి 200 బిల్లు వచ్చేది ఇప్పుడు 600 రూపాయలు వస్తా ఉంది అని ఆవేదన చెందుతున్నారు మేము ఏమి తినాలి ఎలా బ్రతకాలి పిల్లల్ని ఎలా పోషించుకోవాలి ఆవేదన చెందుతున్నారు ఇవి కాక స్థానికంగా పలు కాలనీలలో మరియు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు బీరప్ప గుడి వెనకాల నాగసముద్రం బావి హౌసింగ్ బోర్డ్ సాయి బాబా గుడి కాలనీ సిఐటియు కాలనీ ద్వారకా నగర్ అల్లిపీరా కాలనీ ప్రశాంతి నగర్ శ్రీనివాస్ నగర్ మోదీనాబాద్ నాయి బ్రాహ్మణ కాలనీ ఎర్ర చెరువు కాలనీ భీమ్ రెడ్డి కాలనీ దోనుముక్కల రోడ్డు ఇందిరమ్మ కాలనీ జగనన్న కాలనీ వంశ రాజుల కాలనీ సంతోష్ నగర్ సిద్ధార్థ నగర్ మైనార్టీ కాలనీ సాయినాథ్ గౌడ్ కాలనీ బెస్త కాలనీ అంజలి నగర్ సంజీవ్ నగర్ ఈ ప్రాంతంలో రోడ్లు మురికి కాలువలు లేక వర్షపు నీరన్ని రోడ్లు పైన నిలబడిపోయి గుంతలమయమై వాహనాలు రాకపోకలకు ఇబ్బంది పాదాచార్యులు రాకపోకలకు ఇబ్బంది ఇంట్లో ఉన్న వాళ్ళు బయటికి రాలేక బయటికి వెళ్లి ఇంట్లోకి రావాలన్నా చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది వర్షం నీరని ఇళ్లల్లోకివచ్చి ఇబ్బందులు పెడుతున్నాయి అనారోగ్యాలకు గురవుతున్నాము అని ఆవేదన చెందుతున్నారు సచివాలయ సిబ్బంది వస్తుంటారు చూస్తుంటారు వెళ్ళిపోతుంటారు కానీ సమస్యలు పరిష్కారం కావడం లేదు సచివాల నుండి ఉపయోగం లేదు అని కాలనీ ప్రజలు పాదయాత్ర బృందంతో మొరపెట్టుకోవడం జరుగుతా ఉంది పట్టణంలో దోమలు విపరీతంగా పెరిగిపోయి మా ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నాయి దోమలు నివారణలో అధికారులు చాలా నిర్లక్ష్యంగా వహిస్తున్నారు అని బాధపడుతున్నారు కాలనీలో ఎక్కడ చెత్త అక్కడే ఉండిపోతా ఉంది కాలువలు శుభ్రం చేయడానికి వారానికి ఒక్కసారి వస్తున్నారు దుర్వాసన వస్తుంటాది ఇంటి బయట అరగంటసేపు కూడా కూర్చోలేని పరిస్థితి ఒకపక్క దోమలు మరోపక్క దుర్వాసన భరించలేని పరిస్థితి ఉంది చిన్నపాటి వర్షానికి మురికి నీరన్ని ఇళ్లల్లోకి రోడ్డు మీదికి వస్తుంది ఎప్పుడో ఆరు నెలలు సంవత్సరం కింద చేసిందని ప్రజలు చెప్తున్నారు చాలా దారుణంగా పరిస్థితి ఉంది పాలకులు అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు అని ఆవేదన చెందుతున్నారు దీనితోపాటు వీధి కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయింది స్కూటర్లో వెల్ల వారి మీదికి వెళ్లి కరుస్తుంటాయి ప్రమాదాలు జరుగుతున్నాయి చిన్నపిల్లలు ను కరుస్తుంటాయి సచివాలయ సిబ్బందికి చెప్పిన పట్టించుకోరు అని సిపిఎం పాదయాత్ర బృందంతో విన్నివించుకోవడం జరిగింది భాగ్యనగర్ మస్తాన్ పేట బెంచ్ కొట్టాలి పలు కాలనీ లా లో ఎన్నడో వేసిన రోడ్లు కాలువలు కొన్ని శిథిలమై ఉన్నాయి కల్వర్టులు నడిరోడ్డులో గుంతలు పడి ఉన్నాయి ప్రజా ప్రతినిధులకు అధికారులకు చెప్పుతున్న రిపేరి చేయడం లేదు వీటితోపాటు ఇదే కాలనీలలో ఇన్ని సంవత్సరాల రోడ్లు వేయని వీధులు కూడా ఉన్నాయి వీటిని చూస్తున్నారు గాని పరిష్కారం చేయడం లేదు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ ప్రజా పోరుయాత్ర బృందం కోరడం జరుగుతున్నది.

## ఉమ్మడి జిల్లాల్లో అధ్వానంగా గురుకుల పాఠశాలలు - మోహన్ నాయక్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 3 (శుభోదయం న్యూస్) : ఉమ్మడి జిల్లాల్లో గురుకుల పాఠశాలలు అద్వానంగా ఉన్నాయని ముఖ్యంగా గదులు వర్షం వచ్చిందంటే కారుతున్నాయని మంచినీటి సౌకర్యం కూడా విద్యార్థులకు అందడం లేదని హరిత దివ్యంగా సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు వి మోహన్ నాయక్ పేర్కొన్నారు సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో డివిజనల్ అధికారి నాగభూషణం పత్రం అందజేశారు ఈ సందర్భంగా మోహన్ నాయక్ మాట్లాడుతూఉమ్మిడి జిల్లాలో ని అన్ని గురుకుల ల్లో మౌళిక వసతులు కల్పించాల చర్యలు తీసుకోవాలని మనవి ఉమ్మడి జిల్లాలో ని అన్ని ప్రభుత్వ గురుకులాల్లో మౌళిక వసతులు కల్పించాలని గుదులుచీలి పై కప్పు చీలి వర్షం వస్తే కారుతుందని తలుపు లు సరిగ్గాలేక దోమలు వెలుపలక వస్తున్నాయని నీరు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని శుభ్రంత లేక అనార్యోగాల పాలవుతున్నారని కొన్ని గురుకులాల్లో వార్డెన్ లేరు వార్డన్లు లేక విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేసేవారు లేదని రాష్ట్ర ప్రభుత్వ అన్ని ఎస్టీ, గురుకులలాలకు సిబ్బంది భర్తీ చేయాలని కోరుతున్నాము విద్యార్థుల సమస్యల తీర్చి ఆదుకోవాలని

## " వెన్నుపోటు దినం విజయవంతం చేద్దాం "




లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ) శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి జిల్లా కార్యాలయం నందు అనుబంధ విభాగాల కో-ఆర్డినేషన్ ఇంఛార్జి రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం ప్రెసిడెంట్ శ్రీ వెన్నపూస రవీంద్రారెడ్డి మరియు హిందూపూర్ అబ్జర్వర్ శ్రీ రమేష్ రెడ్డి అధ్యక్షతన జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షుల మరియు నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులతో సమావేశంలో హిందూపురం నియోజకవర్గ



ఇంచార్జ్ శ్రీమతి % చీ% దీపిక వేణు రెడ్డి సూచనల మేరకు పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించదలచిన "వెన్నుపోటు దినం "నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా మీ నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని తెలిపారు.ఇది అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడాల్సిన సందర్భమని.. ప్రజల ఆకాంక్షను ప్రతిబింబించే కార్యక్రమం కాబట్టి ప్రజలను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై వారి పక్షాన శాంతియుతంగా ఈ కార్యక్రమం చేపడుతోందని, వైయస్ఆర్సీపీ క్యాడర్ అంతా క్రియాశీలకంగా దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన పోరాడేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రామాంజనేయులు మహిళా విభజన అధ్యక్షురాలు కవిత రెడ్డి బూత్ నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు హనూక్ నియోజకవర్గం అంగన్వాడి అనుబంధ విభాగాల అధ్యక్షురాలు సిద్ధి గంగమ్మ నియోజకవర్గ సోషల్ మీడియా అనుబంధ విభాగాల అధ్యక్షులు శ్యాంప్రసాద్ రెడ్డి లేపాక్షి మండల యువ నాయకులు రవి పాల్గొనడం జరిగింది.

## ఘనంగా గన్నవరంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం






గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గంలో గన్నవరం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గోగులమూడి రవీంద్ర ఆధ్వర్యంలో నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పెనమలూరు నియోజకవర్గం కోఆర్డినేటర్ మాజీ పీసీసీ వైస్ ప్రెసిడెంట్ ధనేకుల మురళి మోహన్ రావు, కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు గొల్లు కృష్ణ, పామర్రు నియోజకవర్గ కోఆర్డినేటర్ జనరల్ సెక్రెటరీ మొవ్వ మోహన్ రావు, కృష్ణాజిల్లా మహిళా అధ్యక్షురాలు త ఝాన్సీ రాణి, పాల్గొని నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లు కృష్ణ మాట్లాడుతూ గన్నవరంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషదాయకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేయడం కోసం గ్రామాల్లో కమిటీలు నిర్వహించాలని, మండల నియోజకవర్గ జిల్లా స్థాయి కమిటీలు కూడా ఏర్పాటు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రాష్ట్రంలో అధికారం కోసం పోరాడుతామని అలాగే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానిని చేసుకోవడం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వహించాలని సూచించారు. ప్రజల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరాటాలు చేస్తామని ప్రజలకు సేవ చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ముందుంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గన్నవరం మండల అధ్యక్షులు గోగులమూడి రవీంద్ర మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో కమిటీలు ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని, ప్రజల సమస్యలపై పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి దుశ్శాలువతో సత్కరించిన గన్నవరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోగులమూడి రవీంద్ర.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గన్నవరం మండలం ఉపాధ్యక్షులు తంగిరాల అజయ్, గన్నవరం మండలం యూత్ ప్రెసిడెంట్ వక్కలగడ్డ జగదీష్, పెదన నియోజకవర్గం సీనియర్ నాయకులు లింగాల సుధాకర్ రావు, అప్పారావు, రమేష్, జనార్ధన్, లీలా కృష్ణ, రామ్మోహన్ రావు, అవనిగడ్డ నియోజకవర్గం సీనియర్ నాయకులు సుబ్బారావు, మచిలీపట్నం నియోజకవర్గ నాయకులు కోక ఫణి భూషణ్ తదితరులు పాల్గొన్నారు...

## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి : సిపిఐ



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 3 (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూఎన్డీఏ కూటమి ఎన్నికల ముందు ఏపీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ అయిన సూపర్ పథకాలను వెంటనే అమలు పరచాలని ఈరోజు గుంతకల్ ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేష్ పాల్గొని మాటలాడుతూ ఎన్నికలకు ముందు ఎన్ డి ఏ కూటమి ఏపీ ప్రజలకు సూపర్ 6 పథకాలు ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం కాలం అవుతున్న వాటిని అమలుపరచడంలేదు.ప్రధానంగా ఒక నెల ముందే వర్షాలు కురుస్తున్నాయి రైతులు అందరూ వ్యవసాయం చేసుకుంటూ పొలాల్లో ఉన్నారు అటువంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సహాయంగా 20 వేల రూపాయలు వెంటనే అందేవిధంగాచూడలి.ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితమని రాష్ట్రంలో 3/ రాష్ట్ర ప్రజలకి ఉచిత సిలిండర్లు అందివుంటాయి ఏమో అనేది ఒక అనుమానం కూడా ఉంది. తక్కిన వారి పరిస్థితి ఏమిటి ఇది కూడా తూతూ మంత్రంగానే అమ్ములు పరుస్తున్నారు. తల్లివందనం ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15000 ఇస్తానని హామీ ఇచ్చారు ఈనెల 12వ తారీకున స్కూలు ప్రారంభమవుతున్నాయి ఆ ప్రారంభం రోజు వేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగిందిరాష్ట్ర ప్రజలు కి నమ్మకాలు కలవడం లేదు. రాష్ట్రంలో నిరుద్యోగులకు సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇవ్వడం జేరిగింది. ఉద్యోగం వచ్చేంతవరకు నెలకు 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఉద్యోగులు ఎప్పుడుప్రతి మహిళకి నెలకు 1500 ఇస్తామని, ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ఏపీ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది ఇప్పటికే పరిపాలన సంవత్సరకాలం పూర్తయింది. తక్కిన నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేతుందో రాష్ట్ర ప్రజలు సందిగ్ధంలో పడుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో బడ్జెట్ లేదు. ఈ పథకాలను అమలు పరచాలంటే చాలా కష్టంగా ఉంది.అని మాట్లాడుతుంటే చాలా హాస్యంగా ఉంది.ఎందుకంటే గతంలో ముఖ్యమంత్రి మరియు ప్రతిపక్ష హోదాలో ఉన్నారు.మరియు భారతదేశంలోనే సీనియర్ రాజకీయ నాయకుడని చెప్పుకుంటున్నారు.ఇన్ని అనుభవాలు కలిగినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన విధానం తెలిసిన వారే, ఏ విధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు పరుస్తాను అని హామీ ఇచ్చారోదానిని ఏపీ ప్రజలకు తెలపాలి మరోపక్క ఆర్థిక విషయాలలో మెరుగుపరుస్తానని చెప్పారు వాటి కూడా ఐదున్నర కోట్ల ప్రజలకు సమాధానం చెప్పాలి.వీటితో పాటు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక సెంటు స్థలం సరిపోదు, అని గగ్గోలెత్తిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పుడు సామాధానం రాష్ట్ర ప్రజలకు తెలపాలి?సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ వైయస్సార్ ప్రభుత్వం నుండి నేడు ఎన్ డి ఏ ప్రభుత్వం వరకు పట్టణాల్లో రెండు సెంట్లు ,గ్రామాల్లో మూడు సెంట్లు ఇవ్వాలి అని కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో కార్యాలయాలకు, మున్సిపలకార్యాలయాలకు, ఎంపీడీవో కార్యాలయాలకు వ్యక్తిగత ఇంటి స్థలాల అర్జీలు ఇవ్వడం జరిగింది. కానీ నేటి వరకు వాటి ఊసే లేదు.టేట్కో హౌసెస్ 80 శాతం పూర్తి చేసుకుని ఉన్నాయి, వాటి పని ఇంతవరకు మొదలు పెట్టలేదు. మన గుంతకల్లు దోనుముక్కల టుట్కోకాలనీ నందే కనబడుతున్నాయి.500 రూపాయల నుండి లక్ష రూపాయలు వరకు ప్రభుత్వ అధికారులు పేరున చెక్కులు ఇవ్వడం జరిగింది.టేట్కో ఇల్లు పూర్తి కాలేదు, కానీ బ్యాంకు అధికారులు మాత్రం ,మీరు టెట్కు హౌసెస్ రుణాలు తీసుకున్నారు, కాబట్టి మీరు కంతులు వారీగా అమౌంటు చెల్లించాలని లబ్ధిదారులు ఇండ్లకు పోయి బ్యాంక్ అధికారులు నిలదీస్తున్నారు, మరొక ప్రక్క ఫోన్ ద్వారా ,మెసేజ్ ల ద్వారా ఇబ్బందులు పెడుతున్నారు. మీరు చెల్లించని ఎడల మీ బ్యాంక్ అకౌంట్లో తీసుకుంటామని వారిని బెదిరిస్తున్నారు.ఒక్క సంవత్సర పాలనలోనే ఇన్ని అవకతవకలు తెచ్చుకున్న ప్రభుత్వం ఏది అంటే ఎన్ డి ఏ కూటమే వెంటనే, ఇంటి స్థలాలు, సూపర్ సిక్స్ పథకాలు అమలు పరచకపోతే సిపిఐ పార్టీ ఇతర రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరిక చేస్తూ ప్రసంగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర సిపిఐ రూలర్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్ గారు ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య రైతు సంఘం నాయకులు ఉమర్ గడ్డంభాషప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బీసీ కుల్లాయప్ప మండల అధ్యక్షులు ప్రసాద్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వెంకట్ నాయక్ సిపిఐ నాయకులు పృథ్వి మిల్లు రామాంజనేయులు చిదంబరం మల్లయ్య శంకరప్ప కత్తి శీను మిల్లు రమేష్ గురు స్వామి నరసింహ చారి నూరు సోమన్న డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి పామిడి మండలాల్లో వెన్నుపోటు గోడపత్రికలను విడుదల చేసిన.....

మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, వై వెంకట్రాంరెడ్డి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 3 (శుభోదయం న్యూస్): జూన్ 4వ తేదీన వెన్నుపోటు కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తరలిరావాలని గుత్తి పామిడి మండలాల్లో సోమవారం వైఎస్ఆర్సిపి పార్టీ మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి వై వెంకట్రామిరెడ్డిలు విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా గుత్తి పామిడిలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు ఈ సందర్భంగా అనంత వెంకట్రామిరెడ్డి వై వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు జూన్ 4న వెన్నుపోటు దినములను రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# ప్రిన్సిపాల్ గా అంతోనమ్మ సేవలు అభినందనీయం : వీరమాచినేని సత్యప్రసాద్



నూజివీడు ప్రతినిధి జూన్ 2 శుభోదయం న్యూస్: సేవకు ప్రతి రూపంగా నిలిచి 12 సంత్సరాల పాటు అహర్నిశలు కళాశాల అభివృద్ధి కోసం, విద్యార్థినుల పురోభివృద్ధి కోసం కృషి చేసిన సిస్టర్ అంతోనమ్మ అభినందనీయురాలని స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం ఉదయం హనుమాన్ జంక్షన్ జె.ఎం.జె మహిళా కళాశాలలో గత 12 సంవత్సరాలుగా ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ విశాఖపట్నం బదిలీ అయిన సిస్టర్ పోలవరపు అంతోనమ్మకు సోమవారం ఉదయం కళాశాల ఆవరణలో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో అభినందన సభ జరిగింది.



ఈ సందర్భంగా సిస్టర్ ఆంతోనమ్మ ను ఘనంగా సన్మానించారు. ఆమె జె.ఎం.జె, కళాశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్,లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు ,దాసరి బెనర్జీ , డాక్టర్ వీరమాచినేని స్రవంతి, డాక్టర్ గొర్రెపాటి అశోక్,మేడేపూడి రామమోహనరావు, వీరమాచినేని బుజ్జి, పొలవరపు సుశీలమ్మ, మరియరాజు, పార్వతి, ముత్యాల సువర్ణరాజు,గొట్టాపు వాసు కళాశాల స్టాఫ్ ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచలం

# శివ పేరుమీదప్రతి సోమవారం అన్నదానం కార్యక్రమాలు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ శుభోదయం న్యూస్ : ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పెరుమళ్ళమల్లికార్జున గోల సుబ్బారావు శ్రీను తిమ్మయ్య మోహన్ పుల్లారావు ఆధ్వర్యంలో ప్రతి సోమవారం పేదలకు అరుణాచలం శివ స్వామి తరుపున భోజనాలు పేదలకు భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది ఈ కార్యక్రమానికి సోమవారం దాత పగిడి ఆంజనేయులు బోయినపల్లి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది.

# : సి సి ఆర్ సి కార్డుల కౌలు రైతులకు పంపిణీ అవగాహన కార్యక్రమం




దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్): దోర్నాల మండలం ప్రకాశం జిల్లా ఈరోజు అనగా తేదీ: 02. 06.2025 న గౌరవ సంయుక్త కలెక్టర్ గారి ఆదేశాలు అనుసరించి పంట సాగు హక్కుదారు పత్రాలపై మండల స్థాయిలో రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖల గ్రామ స్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి,అధ్యక్షత వహించి రెవెన్యూ అధికారులకు మరియు గ్రామ సహాయకులకు పలు సూచనలు ఇచ్చారు. పంట సాగుచేసే భూ యజమానులకు సమానంగా కౌలు రైతులకు కూడా ప్రభుత్వం అందించే సబ్సిడీ ఫలాలు అనగా అన్నదాత సుఖీభవ, పంటల బీమా మరియు ఇన్పుట్ సబ్సిడీ మొదలైన పథకాలను అందించడమేనని తెలియజేసారు. ముందుగా గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు పెద్ద ఎత్తున రైతుల్లో కార్డులు ఇస్తున్నట్లు ప్రచారం చేయవలెను. కార్డులు పొందడానికి దిగువ తెలిపిన 4 స్టెప్స్ ను విధంగా ఫాలో అవ్వాలని తెలిపారు. ఫారం 1 ముందుగా కౌలు చేసే రైతులు భూ యజమాని య్నొక్క పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తో పాటుగా అలాగే కౌలు రైతు కూడా తన ఆధార్ కార్డు మరియు పాస్ పార్ట్ సైజ్ ఫోటోను ఫారం 1 కి జత చేసి దానితో పాటు భూ యజమానికి కౌలుదారునకు మధ్య 10 రూపాయల స్టాంప్ మీద పరస్పర ఒప్పందం కుదుర్చుకున్నట్లు వ్రాసుకున్న అంగీకార పత్రాన్ని కూడా జతచేసి గ్రామ రెవెన్యూ అధికారి గారికి దరఖాస్తు చేసుకోవాలి. ఫారం గ్రామ రెవిన్యూ అధికారులు కౌలు రైతు ఇచ్చిన ఫారం వివరాలను పరిశీలించి ఫారం లో ఉన్న విషయాలు వాస్తవమని నిర్ధారించుకున్న తరువాత వారి లాగిన్ లో కౌలు రైతుల వివరాలు, భూ యజమాని య్నొక్క పొలం వివరాలను నమోదు చేసి కార్డు మంజూరు చేయటం జరుగుతుంది. మంజూరు చేసిన కార్డు పూర్తి వివరాలను గ్రామ రెవెన్యూ అధికారులు ఫారం లో నమోదు చేసుకుని కౌలు రైతుకి కార్డు సదరు కౌలు రైతుకి అందజేస్తారు. ఫారం కార్డు తీసుకున్న తరువాత కార్డు వివరాలను గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు తప్పనిసరిగా గ్రామ స్థాయిలో ఫారం రిజిస్టర్ నందు నమోదు చేసుకోవలెను. అలాగే కౌలు రైతులకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందించినా ఇదే రిజిస్టర్ నందు నమోదు చేసుకోవలెను. ఫారం కౌలు రైతులలో అర్హత ఉండి ఎవరైనా కార్డులు పొందని వారు ఎవరైనా ఉన్న యెడల వారి పూర్తి వివరాలతో తహసీల్దార్ గారికి దరఖాస్తు చేసుకుని నా వివరాలను పరిశీలించి నాకు కార్డు మంజూరు చేయమని అప్పీల్ చేసుకోవచ్చును. ఫారం ఐవి(బి) భూ యజమానులలో ఎవరైనా మాకు తెలియకుండా మా అనుమతి లేకుండా మా భూమి వివరాలను పలకరించి వేరే రైతులకు సీసీ ఆర్ సి కార్డు మంజూరు చేసారు , అందువలన పూర్తి వివరాలు పరిశీలించి సదరు సీసీ ఆర్ సి కార్డును క్యాన్సిల్ చేయగలరని తహసీల్దార్ గారికి అప్పీల్ చేసుకోవచ్చును. ఈవిధంగా సీసీ ఆర్ సి కార్డులు గురించి కౌలు రైతులకు అవగాహన కల్పించి ప్రభుత్వ ఉద్దేశాల ప్రకారం వారికి సకాలంలో పంట రుణాలు ఇప్పించేలా చేయాలని కోరారు. జరుగుమల్లి మండలానికి 962 కార్డులు చేయాలని లక్ష్యం నిర్దేశింపబడినట్లు తెలిపారు. రైతు సోదరులు ఈ కౌలు కార్డులు పొంది సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. కార్యక్రమానికి మండల తహసీల్దార్ శ్రీమతి కే. శాంతి మరియు మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్,గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

# వడ్లమూడి వారి

# నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని, కాకొల్లు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ ఎండి వడ్లమూడి నాగేంద్ర శ్రీమతి లక్ష్మీ శిరీష దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం తాడేపల్లి లోని వి.ఆర్ అపార్ట్మెంట్స్ లో నిర్వహించారు. ఈ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో భాగంగా సత్యనారాయణ స్వామి వ్రతంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని



చంద్రశేఖర్, మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు పాల్గొని వడ్లమూడి నాగేంద్ర దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, వడ్లమూడి ని దారపనేని పట్టు వస్త్రంతో సత్కరించారు, కాకోల్లు నాగేశ్వరరావు మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ శ్రీ సీతారాముల చిత్రపటాన్ని బహుకరించారు. వడ్లమూడి హరికృష్ణ, నాగార్జున, అల్లు శ్రీనివాసులు, దుద్దుకూరి లక్ష్మణ్, కాకొల్లు బాబురావు, నంబూరి నరసింహారావు, బురగా వెంకటేశ్వర్లు, పర్వతనేని బద్రీనాథ్, మన్నం వెంకటస్వామి, కామిరెడ్డి లక్ష్మణ్, మాగంటి మాధవ, ఏనుగంటి వెంగళరావు, కొట్టే సాయి తదితరులు వడ్లమూడి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం పోస్టర్ ను ఆవిష్కరించిన దోర్నాల వైసిపి నాయకులు



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): దోర్నాల మండలం ప్రకాశం జిల్లా దోర్నాల మండల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 4 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "వెన్నుపోటు దినం" సందర్భంగా యర్రగొండపాలెం శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ గారి ఆదేశాల మేరకు దోర్నాలోని శివసదనం నందు"వెన్నుపోటు దినం" పోస్టర్ ను ఆవిష్కరించిన వైసీపీ దోర్నాల మండల కన్వీనర్.గంట వెంకటరమణారెడ్డి దోర్నాల మండలం ఎంపీపీ గుమ్మ పద్మజ యల్లేష్ మరియు దోర్నాల మండల వైసీపీ ప్రజా ప్రతినిధులు నాయకులు. పాల్గొన్నారు.

# : కనిగిరిలో 4న జరిగే "వెన్నుపోటు" దినం కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని హామీలిచ్చి అధికారంలోకి ఇచ్చి ఏడాది దాటినా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 4 వ తేది బుధవారం కనిగిరిలో ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారి ఆధ్వర్యంలో జరుగు వెన్నుపోటు దినం కార్యక్రమం లో పామూరు మండలం నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పిలుపునిచ్చారు..పట్టణం లోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారి ఆదేశాల మేరకు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించి "వెన్నుపోటు "దినం పోస్టర్ ఆవిష్కరించారు..ఈ సందర్భంగా మండల నాయకులు ఎంపీపీ గంగసాని లక్ష్మీ, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం లో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నగదు బదిలీ పథకం ద్వారా సుమారు రూ. 2.70 లక్షల కోట్లను పేదలకు వారి ఖాతాల్లో జమ చేసి పేదల ఆర్థిక జీవన ప్రమాణాలను మెరుగుపరిచి దేశానికే ఆదర్శవంతమైన పాలన అందించిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు..అబద్ధపు హామీలతో అధికారం లోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఒక్క హామీని కూడా అమలు చేయని కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా అందరూ తరలి వచ్చి ప్రజల పక్షాన పోరాడాలన్నారు..గంగసాని హుస్సేన్ రెడ్డి, గంగసాని లక్ష్మీ, చప్పిడి సుబ్బయ్య,కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి,అంబటి కొండారెడ్డి, షేక్ చాంద్ బాషా, జొన్నలగడ్డ గోవిందయ్య, చెనికల శ్రీనివాసులు, షేక్ గయాజ్,తాతపూడి రాము, శ్రీరామ శ్రీనివాసులు, గంధం ఏసు రత్నం, మిరియం రామారావు, ముడియాల అనంత రెడ్డి , కందుల శివరామిరెడ్డి, బద్రిస్వామి




రంగారెడ్డి, అంచూరి సత్యంరెడ్డి, షేక్ నాయబ్ రసూల్,మోరబోయిన రాధాకృష్ణ, మంచికంటి మధుసూదన్ రావు, పబ్బత్తి సూరి, బివి రెడ్డి, రాగిపిండి సత్యం,మారాంరెడ్డి మాలకొండారెడ్డి, పోలంరెడ్డి రమణారెడ్డి, పోలు బాలిరెడ్డి, బాలిరెడ్డి,పిరికిటి వెంకటనారాయణ, చల్లా నారాయణ, సీదనబోయిన గిరిబాబు, సూరిపోగు నారాయణ, కర్రా కృపనాథం, కోడూరి రామసుబ్బారెడ్డి, బద్దెపూడి జార్జి, కుమ్మరికుంట శాంసన్, తుమ్మా పిచ్చిరెడ్డి, తాతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఉడుముల ఆదినారాయణ రెడ్డి, తుపాకుల ఆంజనేయులు రెడ్డి,మాలెం అంజిరెడ్డి,షేక్ ఆరిఫ్, కందుల మహేంద్ర, తాళ్ల నాగేశ్వరరెడ్డి, మూలే కోటిరెడ్డి, పోలు మోహన్ రెడ్డి, థమ్సప్ మహబూబ్ బాష,షేక్ రసూల్, షేక్ రసూల్ ఖాన్, షేక్ నాగూరు బాష, కందుల సుబ్బారెడ్డి, కోటపాటి రమణారెడ్డి, కోటపాటి వెంకటస్వామి రెడ్డి,సోమిరెడ్డి బోసు, గడ్డం వెంకటనారాయణ రెడ్డి,వెగ్గలం బాలబ్రహ్మాచారి, వేండ్లూరి సాల్మన్, దాసరి సత్యం, తెలుకుట్ల శ్రీనివాసులు,కొల్లా రమణయ్య, నక్కా మాల్యాద్రి రెడ్డి, పొలుబోయిన నరసింహ రావు, ఎర్రగొర్ల మల్లికార్జున,మన్నెం మాధవరావు, సుత్తినేని రమణయ్య, పిక్కిలి మస్తానయ్య, వేముల గురుస్వామి,షేక్ రసూల్,పాలేటి ప్రేమ కుమార్,సూరిపోగు మాల్యాద్రి,సోషల్ మీడియా సభ్యులు మర్రి రాజు, రాచకొండ మహేంద్ర, చేనికల వెంగాళరావు, వేముల రమణయ్య,నరేష్, బోయల్లా మహేష్, జక్కు శ్రీనివాసుల రెడ్డి, బోయల్లా తిరుపతి రెడ్డి, బోయల్లా మాధవ, బోయల్లా మహేంద్ర,కసిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, రాగిపిండి తిరుపతి రెడ్డి, త్రినాథ్, షేక్ వసీమ్, పందిటి గురవయ్య, పందిటి దానయ్య, కాటం వెంకటేశ్వర రెడ్డి, తాతిరెడ్డి రమణారెడ్డి, కాకు ఆదినారాయణ,ఇర్రి శ్రీనివాసుల రెడ్డి, కరణం వెంకట్రావు, గోవిందు కొండారెడ్డి, దొడ్డా చెంచయ్య, దొడ్డా నాగభూషణం, మొగల్లూరి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు..

# కొప్పాల సుబ్బయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన పామూరు మండలం వైసీపీ నాయకులు



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం దూబగుంట పంచాయతీ పడమటిపల్లి గ్రామానికి చెందిన కొప్పాల సుబ్బయ్య (65) అనారోగ్యంతో బాధపడుతూ ఈ రోజు మధ్యాహ్నం చనిపోవడం జరిగినది.. విషయం తెలుసుకొన్న మండల వైసీపీ నాయకులు ఆయన బౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఓదార్చారు.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీకు, మీ కుటుంబ సభ్యులకి అండగా ఉంటుందని లిఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారితో కలిసి మరలా ఒకసారి వస్తామని తెలియచేసారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి, నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ శ్రీనివాసులు,ఉడుముల ఆదినారాయణ రెడ్డి,మండల సోషల్ మీడియా ఉపాధ్యక్షులు రాచకొండ మహేంద్ర, కందుల శివ రామిరెడ్డి, బత్తుల మస్తాన్ రెడ్డి, కొప్పాలా రామనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..గ్రామ సర్పంచ్ కందుల శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరెడ్డి ఫోన్ లో కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు..

# రీజినల్ జోన్ బోర్డు చైర్మన్ సన్మానించిన కొండిశెట్టి రమణయ్య



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : బిజెపి రాష్ట్ర నాయకులు ఆర్టీసీ నెల్లూరు రీజినల్ జోన్ బోర్డు చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి పామూరు వచ్చిన సందర్భంగా పామూరు ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి కనిగిరి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య వారికి పామూరు మండల కేంద్రం లో ఉన్న ఈ ఆర్టీసీ బస్టాండ్ ద్వారా ఎక్కువగా నెల్లూరు విజయవాడ చెన్నై విశాఖపట్నం హైదరాబాద్ బెంగళూరు తెలంగాణ వివిధ ప్రాంతాలకు మా ప్రాంత ప్రజలు వలస పోయి ఉన్నారని అందుకుగాను పామూరు ఆర్టీసీ బస్టాండ్ నుండి ఎక్కువగా నెల్లూరు బస్సులు నడుపుతున్నారు కావున గత 40 సంవత్సరాల నుండి ఎక్కువ బస్సులు నడుపుతున్నారు ఈ ఆర్టీసీ బస్టాండ్ ద్వారా అత్యధిక ఆదాయ వనరులు వస్తున్నాయి 30 సంవత్సరాల నుండి ఈ ప్రాంతం కు బస్సు డిపో ఏర్పాటుకు సంబంధించి ఎన్నికలలో అనేక వాగ్దానములు చేసి ఉన్నారు, 10 సంవత్సరాల పూర్వం బస్టాండ్ సమీపంలో ఉండబడిన సర్వే నంబర్ 37/1,37/8 సంబంధించిన సదరభూవుని సేకరించి ప్రతిపాదనలు కూడా పంపియున్నారు ఆ యొక్క భూమి గత వైసిపి ప్రభుత్వం లో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు భూ బకాసురుల చేతిలో అన్యాకాంతమై ఉన్నది కావున అతి పెద్ద కేంద్రమైన ఈ ప్రాంతంలో బస్సు డిపో ఏర్పాటు చాలా ముఖ్యమైన అంశం మీరు తక్షణం ఈ విషయముల మీద పరిశీలించి మా ప్రాంతమునకు డిపో ఏర్పాటు చేయుటకు మీ వంతు కృషి చేసి త్వరలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ వారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వెంకట సుబ్బారావు, మాజీ బిజెపి మండల అధ్యక్షులు జాజం చిన్న సుబ్బయ్య పాల్గొనడం జరిగింది.

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన చెవ్వ మల్లయ్య ముదిరాజ్అనారోగ్యంతో చాలా రోజుల నుండి బాధపడుతూ మృతి చెందారు వారికి సొంత ఇల్లు కూడా లేదు చాలా నిరుపేద కుటుంబం,వారి యొక్క కుటుంబ సభ్యులకి,ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్వర్తి గ్రామ పెద్దలు యువత ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లాల్ బజార్ గ్యారీ సన్ వెస్లీ చర్చిలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్) మే 2: కంటోన్మెంట్ ఏడవ వార్డు లాల్ బజార్ గ్యారీ సన్ వెస్లీ చర్చిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ప్రెస్బీ టర్ ఇంచార్జ్ ,రెవరెండ్ రాజేశ్వర్ సాల్మన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ సాల్మన్ కమిటీ సభ్యులతో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ రక్షణ, రాష్ట్ర ప్రజలు క్షేమాభివృద్ధి కలిగి సుభిక్షంగా ఉండాలని యావత్ క్రైస్తవ సమాజం ప్రార్థన చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, రూతు వరలక్ష్మి, మోర్తా జాన్, సూర్య పోగు జాన్, జేపీ శాంతయ్య, బోర్ల రవీంద్ర, రేలంగి జాన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్‌చెరు పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం, జిహెచ్ఎంసి కార్యాలయం, మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్, బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయాలు, వారి ఆశయాల సాధన దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి అడుగును ప్రజల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వేస్తోంది అని పేర్కొన్నారు. అలాగే, పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సపన దేవ్, మాణిక్యం, గూడెం మధు, విజయ్, మల్లికార్జున్, పట్టణ పుర ప్రముఖులు, కుల సంఘాల సభ్యులు, మహిళలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మరియు ఎం డి ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## రోడ్డును ఆక్రమించి ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు :

### డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరులో తరచు ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని తన దృష్టికి రావడంతో డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ తన సిబ్బంది అయిన పామూరు సి ఐ భీమా నాయక్, ఎస్ ఐ కిషోర్ బాబు, వెలిగండ్ల ఎస్ ఐ కృష్ణ పావని తో కలిసి ఈ రోజు పామూరు మమ్మీ డాడీ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఫుట్ ప్యాట్రోలింగ్ చేస్తూ రోడ్డు ని ఆక్రమించి ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న షాపులకు ఫైన్ వేయించి పంచాయతీ సిబ్బంది తో కలిసి ఆక్రమణలని తొలగించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ప్రజలను అసౌకర్యానికి గురి చేస్తూ రోడ్డు ని ఆక్రమిస్తే ఈ సారి చట్ట పరమైన కేసులు కడతామని హెచ్చరించారు.

## వడ్డె ఓబన్న విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు





ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్) : ధర్మవరం పట్టణంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా నాయకుడు వడ్డె ఓబన్న విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనాల్సిన అవసరం ఉన్న కారణంగా ఈ వేడుకకు రాలేకపోయారు. అయితే, ఆయన హృదయపూర్వకంగా వడ్డె ఓబన్న కి నివాళులు అర్పిస్తున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఓబన్న త్యాగాలు అనంతమైనవి. అటువంటి మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారి జీవిత చరిత్రను భావితరాలకు పరిచయం చేయాలనే మహత్తర లక్ష్యంతో ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది అని పేర్కొన్నారు. వేడుకలో హరీష్ బాబు వడ్డె ఓబన్న విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, వారి స్మృతిని స్మరించుకున్నారు. ఆయన ప్రసంగంలో ఓబన్న పోరాట పటిమ, దేశభక్తి, సామాజిక సేవపై విశేషంగా ప్రస్తావించారు. వడ్డె ఓబన్న కేవలం ఒక స్వాతంత్ర్య సమరయోధుడే కాదు, ఓ ప్రజావేత్తగా ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకుడు. వారి జీవితం ఈ తరం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది అని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ వేడుకకు వడ్డే సంఘం నాయకులు, బీజేపీ నాయకులు, వడ్డే శిన, నారప్ప, పోతుకుంట రాజు, రమణ, రవి, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

## నిర్లక్ష్యం సహించం, ప్రజల అవసరాలకే మేం ప్రాధాన్యం : హరీష్ బాబు





ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గంలో ప్రారంభమైన రోడ్డు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇటీవల 27వ మరియు 28వ వార్డుల్లో మంత్రి స్వయంగా శంకుస్థాపన చేసిన రోడ్డు అభివృద్ధి పనులు ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అధిక నాణ్యతతో చేపట్టబడింది. ఈ పనుల పురోగతిని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు స్వయంగా పరిశీలించారు. 27వ మరియు 28వ వార్డు ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలిస్తూ, బాధ్యత వహిస్తున్న అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. పనుల్లో ఎలాంటి విళంబం లేకుండా, నిర్మాణ నిబంధనల ప్రకారం వేగంగా పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.మన మంత్రి ప్రజల సమస్యలను గుర్తించి, రోడ్డు వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టిన ఈ పనులు నాణ్యతతో, సమయపాలనతో పూర్తవ్వాలన్నదే మా అభిమతం. ఎటువంటి నిర్లక్ష్యం సహించబడదు. ప్రాంత ప్రజలు అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు తెలిపారు.

## ప్రభుత్వ సాంఘిక సంక్షేమ

### వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి : ఏఐఎస్ఎఫ్



ఉమ్మడి అనంతపురం బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్) : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా సమితి ఆధ్వర్యంలో రాష్ట్రంలో నేటి నుంచి విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న తరుణంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈరోజు అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో కదిరి ఆర్డిఓ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా విద్యార్థులకు తాగునీటి సదుపాయం గదులలో లైట్లు ఫ్యాన్లు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరుతున్నాము అన్నారు. విద్యార్థులకు ట్రంకు పెట్టెలు పుస్తకాలు బట్టలు, దుప్పట్లు మరియు దోమతెరలు సకాలంలో అందించాలని గత కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని కోరుచున్నాము. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ కుక్ ,అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము,లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కారానికై పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కదిరి నియోజవర్గ కార్యదర్శి గణేష్, కిరణ్, మల్లికార్జున, సాయి ప్రదీప్ వంశి తదితరులు పాల్గొన్నారు.

## తలుపుల మండలం తాసిల్దార్ ఆఫీస్ ముందు సిపిఐ, డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో ఇంటి స్థలాల నిరుపేదకి ఇవ్వాలని ధర్నా



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్): ఈరోజు తలుపుల మండలం తాసిల్దార్ ఆఫీస్ ముందు సిపిఐ డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో సిపిఐ నిర్వహించినటువంటి ఏంటి స్థలాల కొరకు పట్టణంలో రెండు సెంట్లు పల్లెలో మూడు సెంట్లు తెలుగుదేశం ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలానికి ఐదు లక్షల రూపాయలు డబ్బులు ఇవ్వాలని సిపిఐ ఇల్లు లేని నిరుపేదలంతా ఎమ్మార్వో ఆఫీస్ దగ్గరికి ఈరోజు భారీ ఎత్తున ధర్నా చేయడం జరిగింది.వీటికి ఎమ్మార్వో స్పందిస్తూ ఎవరైతే ఇండులేని నిరుపేదలు ఉన్నారో వాళ్లకు కచ్చితంగా న్యాయం జరుగుతుంది పది రోజుల్లో మీకు న్యాయం చేకూరితట్టుగా నేను పై అధికారులతో మాట్లాడి మీకు న్యాయం చేస్తానని ఎమ్మార్వో ఈరోజు చెప్పడం జరిగింది ఇందులో ఇందులో పాల్గొన్నటువంటి వారు డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కె అంజన్ బాబు తలుపుల మండలం సిపిఐ కార్యదర్శి జగిలిఈశ్వరయ్య. ఎల్వి రమణ. సిద్దయ్య. ఖాదర్ హుస్సేన్ ఎస్ఎఫ్ మండల నాయకులు అశోక్ మరియు రమణ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసి ఎంఆర్ఓ గారికి వినతిపత్రం ఇచ్చి వివరించడం జరిగినది.

## ప్రజా శ్రేయస్సే వైఎస్సార్ సీపీ ధ్యేయం.... వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేద్దాం....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఇప్పుడు ప్రజలను నయవంచనకు గురి చేసిన కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు పోరాటా లకు వైసిపి కార్యకర్తలు సిద్ధం కావాలని, సీఎం చంద్రబాబుకు కనువిప్పు కల్గించేందుకు వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పిటిసి పులికొండ నాయక్, వైసీపీ నాయకులు తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి, ఎర్రగుడి రామచంద్రారెడ్డి, రాతనమోహన్ రెడ్డి, జిట్టా నగేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, అట్లా గోపాల్ రెడ్డి లు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలి లోనే వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి వెన్నపోటు దినం వాల్పోస్టర్లను వారు ఆవిష్కరించారు అనంతరం జరిగిన వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 4న ఉదయం 10 గంటలకు పత్తికొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ ఆధ్వర్యంలో జరిగే వెన్న పోటు ర్యాలీలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, తొలి సంతకాలకు వన్నె తెచ్చిన నాయకులు దివంగత నేత వైఎస్సార్, ఆయన తనయుడు వైఎస్ జగన్ అని గుర్తు చేశారు. చంద్రబాబు ప్రస్థానమంతా వెన్నుపోటేనని తెలిపారు. గత ఎన్నికలకు ముందు 'సూపర్ సిక్స్'తో పాటు 175 హామీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకూ ఒక్క హామీ నెరవేర్చలేద న్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో 1.30 లక్షల మందికి సచివాలయ ఉద్యోగాలు, 2.50 లక్షల కుపైగా వలంటీర్లకు అవకాశం కల్పించారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు చాంద్బాషా, వైసిపి నాయకులు నునసారాళ్ళ గోపాల్ రెడ్డి, డాక్టర్ రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మమల్లకుంట సత్తప్ప, దేవరాజు, బోల్లవానిపల్లి శేఖర్ రెడ్డి, గిరి గేట్ల రఘురాం రెడ్డి, జొన్నగిరి సుంకప్ప, మీటే తాండ సర్పంచ్ సలహాదారుడు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలని సిపిఐ ధర్నా....




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): గత సార్వత్రిక శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో కూటమి పార్టీ లు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు ధర్నా చేశారు. ఈ ధర్నాలో మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు నబి రసూల్, సిపిఐ, సిపిఎం పార్టీ ల మండల కన్వీనర్ లు సుల్తాన్, శ్రీరాములు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు రోళ్లపాడు వెంకటేశు లు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీ లు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు మరికొన్ని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. పేదల కు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం, పల్లెల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలని వారు మాట్లాడారు. అనంతరం తహసిల్దార్ రమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉమాపతి, సూరారెడ్డి, ఫొటో వెంకటేష్,పీరా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ నిర్వహించిన భూమి రీ సర్వేతో రైతులకు కష్టాలు సర్వేలో భారీ అవకతవకలు

### రైతులకు తప్పని కష్టాలు

బల్లికురవ, శుభోదయం న్యూస్ : గత ప్రభుత్వంలో జగన్ నిర్వహించినటువంటి భూరక్ష రీసర్వేలు ఎన్నో అవకతవకలు జరిగాయి. ఒకే సర్వే నెంబర్లో ఉన్నటువంటి సబ్ డివిజన్లను మొత్తాన్ని కలిపి ఒకే ఎల్ పి ఎం నెంబర్ కింద చేర్చడం జరిగింది. దీనితో పట్టాదారుడు తనకు సంబంధించిన భూమి రికార్డును ఆన్లైన్లో చూపించకపోవడంతో వన్ బీ లు అడంగలు రాకపోవడంతో రైతులు ఎన్నో కష్టాలు పడుతున్నారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడానికి జగన్ ప్రభుత్వం మంజూరు చేసినటువంటి పాస్ బుక్ చెల్లుబాటు కాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. రిసర్వే నిర్వహించినప్పుడు రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వారి ఇష్టానుసారం సర్వే నిర్వహించారు. సర్వే అనంతరం హద్దురాలను పాతే పని కాంట్రాక్టర్ ఇవ్వటంతో వారి ఇష్టానుసారం ఎక్కడపడితే అక్కడ హద్దురాలను ఫాతి చేతుల దులుపుకున్నారు. అంతేకాకుండా ఒకరి పొలం మరొకరికి రికార్డులో నమోదు కావడం వల్ల వాటిని సరిచేసుకోవడం కోసం ఆఫీసుల చుట్టూ రైతులు తిరుగుతున్నారు. మా పొలం పై మాకు హక్కు పొందేందుకు మేము ఆఫీసుల చుట్టూ తిరిగ వలసి వస్తుందని రైతులు ఆగ్రహిస్తున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని రైతులు వాపోతున్నారు.

## శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానముహుండీ లెక్కింపు వివరాలు తెలిపిన.....

### కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహబాబు



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా, సి.యస్.పురం మండలం, కోవిలంపాడు పోస్టు, మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానంలో తేది.02.06.2025 అనగా ఈ రోజు మధ్యాహ్నం 12.00 లకు డి. వంశీకృష్ణ, కార్యనిర్వహణాధికారి, శ్రీ భైరవేశ్వర స్వామి వారి దేవస్థానము వారి పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఆలయ కార్యనిర్వహణాదికారి శ్రీగిరిరాజు నరసింహబాబు గార్ల సమక్షంలో శ్రీ స్వామి వారి హుండి లెక్కింపు జరిగింది. తేది.28.03.25 నుండి తేది.02.06.25 వరకు అనగా రెండు నెలల ఐదు రోజులకు గాను మెయిన్ హుండిల ద్వారా రూ.8,29,479/- లు, అన్నదానము హుండీల ద్వారా రూ.40,459/- లు మొత్తంగా రూ.8,69,938/- లు ఆదాయము వచ్చినవి. ఈ కార్యక్రమములో ఆలయ అర్చకులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొనారు.

## ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగుఅంజన్న తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ జెండాను ఆవిష్కరించి తెలంగాణ పోరాటంలో మరణించిన అమరవీరులను గుర్తు చేసుకుంటూ,ఈ ప్రభుత్వం తొలి దశ మలిదశ ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీని వేసి గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని పదివేల కోట్లతో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఇందిరమ్మ ఇళ్లలో ఉద్యమకారులకు 20 శాతం ఇండ్లను కేటాయించాలని ఉచిత ఆరోగ్య కార్డులు,బస్సులలో ట్రైన్లో ఉచిత ప్రయాణ సౌకర్యము కల్పించాలని డిమాండ్ చేస్తూ,ఈ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో తొలి దశ మలిదశ ఉద్యమకారు లు కళాకారులులంత తమ విన్నపాన్ని తెలంగాణ రాష్ట్ర మంతట బస్సు యాత్రల ద్వారా పాదయాత్రల ద్వారా మరియు పోస్ట్ కార్డుల ఉద్యమం ద్వారా జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాల ద్వారా భూత్వానికి వివిధ రూపాలలో విన్నవిస్తూనే ఉన్నాము,అయినా ప్రభుత్వము స్పందించడం లేదు కనీసం ఈ రోజైనా ఉద్యమకారులను గుర్తిస్తామని ప్రకటించాలని ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేస్తూ గుర్తించని ఎడల ఉద్యమకారుల ఆగ్రహాన్ని చవిచూడక తప్పదుని ఆయన మాట్లాడారు,ఈ కార్యక్రమంలోఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి గౌరవసలహాదా దారులు బత్తిని సహదేవులు,పబ్బు ఉపేంద్ర బోసు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## జె.వి. వి.సభ్యత్వ నమోదు గోడ పత్రికలు ఆవిష్కరణ,




సిద్ధవటం, మండల విలేకరి – జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సభ్యత్వ ప్రచార ప్రారంభ సమావేశము ఈరోజు ద్వారక నగర్ లోని జె.వి. వి. ఆఫీస్ నందు ఘనంగా జిల్లా అధ్యక్షులు సమీర్ బాష అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నగర జెవివి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఈ నెల 2వ తేదీ నుండి జూలై 15వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సభ్యత్వ ప్రచార గోడపత్రికలు విడుదల చేశారు. సభ్యత్వ పుస్తకాలు నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. వీటి ద్వారా గ్రామస్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక ప్రజలలో శాస్త్ర దృక్పథాన్ని, తర్కబద్ధమైన ఆలోచనను ప్రోత్సహించే ప్రజా శాస్త్ర సంస్థ. మూఢనమ్మకాలు, అజ్ఞానాన్ని నిర్మూలించేందుకు బహుళ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ ఉద్యమంలో ప్రతి విజ్ఞాన ప్రియుడి పాత్ర ఎంతో కీలకం.ఈ నేపథ్యంలో ప్రకటించిన తేదీల లోపల జిల్లా వ్యాప్తంగా వీలైనంత ఎక్కువమంది సభ్యులను నమోదు చేసి శాస్త్రీయ చైతన్యాన్ని మరింత విస్తృత పరచాలని జిల్లా నాయకత్వం పిలుపు నిచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమీర్ బాష, బాలబయన్న ,జెవివి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు శివరాం , సభ్యులు సునీత, నరసింహారెడ్డి, ప్రకాష్, దస్తగిరి రెడ్డి, గౌరీ శంకర్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన వేరుశనగ కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి మండల వ్యవసాయ అధికారి డి శ్రీలత

లేపాక్షి, మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ): లేపాక్షి మండలం నందు విత్తన వేరుశెనగ పంపిణీ కొరకు ఈరోజు నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ ఖరీఫ్ సీజన్ కి సంబంధించి లేపాక్షి మండలం కు -6 రకం 1162 క్వింటాళ్లు%ఙ+ూ% రకం 30 క్వింటాళ్ల కేటాయించినట్లు అలాగే ఇప్పటివరకు 701 క్వింటాళ్లు అన్ని రైతు సేవ కేంద్రాలందు అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు.%ఖ-6 ,ఙ+ూ% రకాలు ఒక బస్తా 30 కేజీల పూర్తి ధర 2790/-రూపాయలు ఇందులో 40 శాతం సబ్సిడీ పోగా రైతులు 1694 రూపాయలు చెల్లించాలని తెలియజేశారు . అలాగే 0.50 సెంట్లు ఉన్న యెడల ఒక బస్తా, ఎకరా వరకు ఉంటే రెండు బస్తాలు, ఎకరా నుంచి ఆపైన భూమి కలిగిన రైతులకు గరిష్టంగా మూడు బ్యాగుల చొప్పున అందజేస్తున్నట్లు తెలియజేశారు. కావున రైతులు తమ రైతు సేవా కేంద్రాల వెళ్లి విత్తన వేరుశనగ కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి శ్రీలత తెలియజేశారు.



## భాజపా ఆధ్వర్యం లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బీర్కూర్ బిజెపి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నాగేల్ల సాయికిరణ్ ,మండల ప్రధాన కార్యదర్శులు బొంతల శ్రీనివాస్ ,మల్లెల యోగేష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు చేపూరి హనుమాన్లు, సీనియర్ నాయకులు బీరుగొండ ,వడ్ల బస్వరాజ్ , బిజెపి నాయకులు ఉప్పు శ్రీనివాస్ , శ్రవణ్ పాల్గొనారు

## కొడకంచి శివాలయం పునర్నిర్మానం శంకుస్థాపన ఆలయ కమిటీ చైర్మన్ అల్లాణి రామోజీరావు ఆధ్వర్యంలో...



జిన్నారం, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి గ్రామంలోని గల 1000 యేళ్ళ చరిత్ర గల బ్రహ్మసూత్ర శివలింగ ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆలయ కమిటీ చైర్మన్ అల్లాణి రామోజీరావు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి మరియు శివాలయం దేవాలయాల పునర్నిర్మానాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆలయ అర్చకులు బద్రి నారాయణ చారి, మాజీ ఉప సర్పంచ్ అభిలాష్ గౌడ్, వార్డు సభ్యులు హరిశంకర్ గౌడ్, పాతూరి మల్లేష్, పాతూరి లక్ష్మణరావు మరియు భక్తులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



తెలంగాణ స్టేట్ బ్యూరో. కె రామారావు (శుభోదయం న్యూస్):సోమవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మరియు అమర ధామం వద్ద నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దశాబ్దాల నిరీక్షణ ఫలితం ఎన్నో ప్రాణ త్యాగాలకు సమాధానం మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొట్లాడు తెచ్చుకున్న మన తెలంగాణలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని



అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లోని ప్రధాన అంశాలపై బడుగు బలహీన వర్గాల, దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారి యొక్క ఆర్థిక అభివృద్ధితోపాటుగా అదేవిధంగా తెలంగాణ యొక్క రెవెన్యూ పెంచుతూ అభివృద్ధి,సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తున్నామన్నారు.ఇది మీ ప్రజా ప్రభుత్వం, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారుగత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలకుల నిర్వాహకం వల్ల గాని అవినీతి వల్ల ఆంధ్ర నాయకత్వాని కంటే ఎక్కువగా కెసిఆర్ కుటుంబం దోచుకుతిన్నారని అన్నారు.16వేల కోట్ల మిగులు బడ్జెట్తో ఏర్పడిన రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారన్నారు.ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ స్ఫూర్తిని కాపాడే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు.??

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని తెలంగాణ అమరవీరుల స్థూపం, జిహెచ్ఎంసి కార్యాలయం, మండల తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోహాజరైన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,.వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి హరీష్ కు లేదు హరీష్ ట్రబుల్ షూటర్ కాదు ట్రబుల్ మేకర్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



వర్గల్, మండల రిపోర్టర్ - విష్ణువర్ధన్ రెడ్డి. (శుభోదయం న్యూస్) జూన్ 2: గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పత్రిక సమావేశంలో శ్రీకాంత్ రావు మాట్లాడుతూ ఆదివారం జగదేవపూర్ మండలం.తీగుల్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై హరీష్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు హరీష్ రావు ట్రబుల్ షూటర్ కాదని ట్రబుల్ మేకర్ అని ఎద్దేవా చేశారు తెలంగాణ రాష్ట్రంలో అందాల పోటీలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని మన తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచంలోని 180 దేశాల సుందరీమణులకు తెలియజేయడం గొప్ప విషయం అన్నారు. మన తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియచేయడం ఏదో తప్పు అన్నట్టు హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో నీ బావమరిది కేటీఆర్ ఫార్ములా1 కార్ రేస్ నిర్వహించినప్పుడు కాంగ్రెస్ నాయకులు ఎవరు విమర్శించలేదని దాంట్లో జరిగిన కుంభకోణం గురించి మాట్లాడారని గుర్తు చేశారు. కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న కలహాల వల్ల హరీష్ రావు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో గజ్వేల్ నియోజకవర్గ శాసనసభ్యుడిగా ముఖ్యమంత్రిగా ఉండి కూడా తన నియోజకవర్గం వర్గల్ మండలంలోని వేలూరు గ్రామంలో నిరుపేద రైతు సెల్ఫీ వీడియో తీసుకుంటూ ఆత్మహత్య చేసుకున్న, మాసాయిపేట వద్ద రైలు ప్రమాదంలో మృతి చెందిన స్కూల్ విద్యార్థులను పరామర్శించకుండా, అలాగే కొండగట్టు బస్సు ప్రమాదంలో భక్తులు మృతి చెందిన పరామర్శించకుండా కేవలం ఫామ్ హౌస్ కి పరిమితం అయినప్పుడు నీ సోయి ఎక్కడికి పోయిందని అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గారంటీలను అమలు చేస్తుంటే హర్షించడం పోయి విమర్శించడం హరీష్ రావుకే దక్కిందన్నారు. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కి వచ్చిన మెజారిటీ కీ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు బిజెపికి అమ్ముడుపోయినా సంగతి ప్రజలకు తెలుసు అన్నారు. టిఆర్ఎస్ బిజెపికి అమ్ముడుపోయిన సంగతి మీ పార్టీ ఎమ్మెల్సీ రెండు రోజుల క్రితం బహిరంగ లేఖ రాశారని గుర్తుంచుకోవాలన్నారు. తీగుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ హరీష్ రావు సీనియర్ శాసనసభ్యులుగా సీనియర్ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండి కూడా స్థాయి మరిచి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు హరీష్ రావు రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ ప్రభుత్వంతో మొదలై మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కిందని గుర్తు చేశారు అమరుల త్యాగాలను గుర్తించి గతంలో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఇచ్చిందని అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. తీగుల్ గ్రామాన్ని దత్తత తీసుకొని మోసం చేసిన ఘనత నీకే దక్కిందన్నారు తెలంగాణ ఉద్యమంలో తీగుల్ ప్రజల పోరాటం మరువలేనిదని మీరు చెప్పే కల్లి బొల్లి మోసపూరిత మాటలను తీగులు ప్రజలు నమ్మక గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించారాని గుర్తు చేశారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, టి పి సి సి రాష్ట్ర లిగల్ సెల్ నాయకులు గోపాలరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూంరెడ్డి హనుమంత రెడ్డి, తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి, సంతోష్ రావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, బుచ్చిరెడ్డి, రాజలింగం గౌడ్, శాంతం స్వామి, నాయకులు నాయకం శ్రీనివాస్, కొత్తపేట రామ్ రెడ్డి, నాయిని శ్రీనివాస్, అరికెల స్వామి, గౌరవ స్వామి, నాయిని వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం: కంటెస్టెడ్ ఎమ్మెల్యే బోర్గి సంజీవులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్) జూన్ 2:సికింద్రబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బోయినపల్లి లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బోర్గి సంజీవ్ హాజరై.. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యమకారులను,కళాకారులను,అమరవీరుల కుటుంబాలకు 1969 ఉద్యమకారులకు ఆదుకోవడంలో పూర్తిగా విఫలం అయిందని బోర్గి సంజీవ్ అన్నారు.60 సంవత్సరాలు కొట్లాడి,1200 వందల మంది ఆత్మబలిదానాలు చేసుకొని,4 కోట్లమంది పోరాడి సాధించుకున్న తెలంగాణలో నిజమైన ఉద్యమకారులను విస్మరించడం ప్రభుత్వ బాధాకరం.ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలని బోర్గి సంజీవ్ అన్నారు.ఉద్యమకారులను ఆదుకోకుంటే వ్యాయామ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాటం చేస్తామని బోర్గి సంజీవ్ హెచ్చరించారు.తెలంగాణ ఆవిర్భావ దినం ఉద్యమకారులను గౌరవించుకోకపోవడం, అమరుల కుటుంబాలకు విస్మరించడం,కళాకారులను ఆదుకోకపోవడం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వానికి తీరని నష్టం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ పోలీస్ ఉద్యమకారుడు తెలంగాణ ఉద్యమకారుల అభివృద్ది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోర్గి సంజీవ్ అన్నారు.రాష్ట్రం మొత్తంలో అమరులను నివాళులు అర్పించారు నిర్లక్ష్య వైఖరి వహించిందని బోర్గి సంజీవ్ అన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### అదనపు కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఏ సి) జె.అరుణ శ్రీ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ





రామగుండం మండలం, రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్): ఎందరో త్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నగర అభివృద్ధి , సంక్షేమం ధ్యేయంగా "ఒక మార్పు %-% అభివృద్ధికి మలుపు " అనే నినాదంతో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10, 2025 వరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయయనున్నట్లు తెలిపారు . ఈ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రదానంగా పారిశుధ్య నిర్వహణ తో పాటు మెరుగైన వసతుల కల్పన పై దృష్టి సారించనున్నన్నట్లు తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా చేపట్టేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సంధర్భంగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పోస్టర్ ను ఆవిష్కరి%శీ%చి కార్యక్రమాన్ని ప్రారంభించారు . అనంతరం వంద రోజుల ప్రణాళిక విజయానికి , మున్సిపల్ అభివృద్ధికి పాటుపడతానని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఆ తరువాత పచ్చజెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. నగర పాలక సంస్థ కార్యాలయం నుండి మున్సిపల్ టి జంక్షన్ మీదుగా గోదావరిఖని ప్రదాన చౌరస్తా వరకు స్వశక్తి సంఘాల మహిళలు , ఆర్ పిలు , మున్సిపల్ అధికారులు సిబ్బంది ర్యాలీ గా తరలివెళ్ళి అమరవీరుల స్తూపం కూడలి చుట్టూ మానవ హారం గా ఏర్పడ్డారు. అనంతరం వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వాములమవుతామని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి వారితో గోదావరి ప్రదాన చౌరస్తాలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయ హే తెలంగాణ " తో పాటు అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ పలు గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ఎ.సి.పి. శ్రీహరి , ఆర్ ఓ ఆంజనేయులు , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జమీల్ , ఎ ఇ తేజస్విని , టి పి ఓ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి , ఆర్ ఐ శంకర్ రావు , సీనియర్ అకౌంటెంట్ లు రాజ్ కుమార్ , రవి తేజ , మెప్మా టి ఎం సి మౌనిక , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య ,బాల రాజ్ కుమార్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సి ఓ లు , ఆర్ పి లు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కు చెందిన విద్యార్థిని జాతీయస్థాయిలో కోడెం వైష్ణవి కి సిల్వర్ మెడల్

### శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్): ఈ నెల 26 నుండి 31 వరకు తమిళనాడు, కె ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఉషు జాతీయ స్థాయి పోటీలో రామగుండం విక్టరీ షోటోకాన్ కరాటే %ఽ% స్పోర్ట్స్ సంస్థ కు చెందినా విద్యార్థిని కోడెం వైష్ణవి (ట్రెడిషనల్ కుంగ్ ఫు, ఫ్లెక్సిబుల్ వెపన్ విభాగంలో తన ప్రతిభను కనబర్చి సిల్వర్ మెడల్ ను సాధించింది. పెద్దపల్లి జిల్లా రామగుండం కు చెందిన విద్యార్థిని కి జాతీయ స్థాయి లో మెడల్ సాధించి జిల్లా పేరును నిలబెట్టిన వైష్ణవి నీ నిన్న తిరుగు ప్రయాణంలో రామగుండం రైల్వే స్టేషన్ కు చేరుకున్న సందర్భంగా స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ " రామగుండం కు చెందిన కోడెం వైష్ణవి జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడం అభిందనీయం, రామగుండం లో అనేక మంది విద్యార్థులను మార్షల్ ఆర్ట్స్ లో చక్కటి ప్రతిభని కనపర్చేలా శిక్షణ ఇస్తున్న మాస్టర్ సురేశ్ కి శుభాకాంక్షలు " అని



అన్నారు. ఈ కార్యక్రమం లో ఐ ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు కొండల రాజేందర్ గారు, విక్టరీ షోటోకాన్ కరాటే రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ వి. సురేష్, మాస్టర్ రాము, ఇండియన్ ఆర్మీ సోల్జర్ ఇస్రత్ బెగ్ మరియు స్థానిక వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరిఖని లో అమరవీరుల స్థూపన్ని అవమాన పరిచిన నగర పాలక అధికారుల పై కఠిన చర్యలు తీసుకువాలి

### స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్రం దశాబ్దాల పోరాటాల తర్వాత, ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం, ఇది కేవలం ఒక రాజకీయ సరిహద్దు కాదు, ఒక సంస్కృతి, భాష, మరియు సంప్రదాయాల యొక్క ఒక ప్రత్యేకమైన రాష్ట్రం 2014 జూన్ 2 న, ఇది ఒక కొత్త రాష్ట్రంగా ఆవిర్భావించి నేటికీ పదకొండు ఏళ్ళు అవుతున్న తరణంలో ఈ పాదకొండేళ్ళలో ఏలిన ప్రభుత్వాలు వందేండ్ల విధ్వంసం జరుగుతుందని సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేసారు. సోమవారం రోజున



గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం దగ్గరికి చేరుకొని స్థూపానికి పూలమాలవేసి అనంతరం ఘనంగా నివాళులర్పించడం జరిగింది అన్నారు.అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సుమారు 1200 మంది విద్యార్థిలు యువత ప్రాణ త్యాగం చేసారని గుర్తు చేశారు.నాడు యూనివర్సిటీలు ఉద్యమ నిలయాలుగా మారారని పిల్లాడిని నుండి వృద్దుడి వరకు పిడికిలి బిగించి కన్నెర్ర చేసి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు. మా నీళ్లు, మా నిధులు, మా ఉద్యోగాలు మాకు కావాలని పోరాటం చేసి రాష్ట్రాన్ని సిద్ధించుకుంటే దొరల పాలనా గడిల పాలనాలు కొనసాగిస్తున్నారని, మిగులు రాష్ట్రంగా ఏర్పడితే అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇక రామగుండం నగర పాలక సంస్థ అధికారులు అయితే అవినీతి తప్ప మరొక ద్యాస లేదని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ రోజున కానీ ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్థూపన్ని ఘోరంగా అవమాపరిచారని అయిన ఆగ్రహం వ్యక్తం చేసారు. పోరాటాల పురిటి గడ్డ విప్లవ చైతన్యం కలిగిన విప్లవాల గని గోదావరిఖని లో కనీసం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని తెలిసికూడా అమరవీరుల స్థూపనికి గౌరవ సూచికంగా అధికారికంగా ఎలాంటి అలంకరణ చేయకపోవడం అమరవీరులను అవమాన పర్చినట్టే అని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. నిరంతరం రామగుండం నగర పాలక సంస్థ ముఖ్య అధికారులు అధికార పార్టీ నేతలకు అనుకూలంగా పనిచేస్తూ వారి మెప్పు పొందే ఎందుకే ప్రయత్నం చేస్తున్నారు తప్ప వారితో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా అమరవీరుల స్థూపాన్ని అగౌరవపరిచిన ప్రధాన అధికారులను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కి డిమాండ్ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, సరిత, రామ, శిరీష, గడప శ్రీకాంత్, మల్లికార్జున్, రమాదేవి, స్వరూప, రామ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర స్థాపనకు పాటుపడిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. అయన ఈ సందర్భంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్ పథకాల ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఒక్కో కుటుంబానికి రూ. 4 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నాం, అని వెల్లడించారు. అయన ఇంకా ప్రజలను అభినందిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి అందరూ భాగస్వాములవ్వాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేదికపై స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పార్టీ కార్యకర్తలు, సాధారణ ప్రజానీకం భారీగా హాజరయ్యారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గుమ్మడిదల: (శుభోదయం న్యూస్)తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మండల కేంద్రం గుమ్మడిదలలో ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు యాదవ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, కే.సి.ఆర్ గారి నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్ర కల సహకారమైందని, అమరవీరుల త్యాగాలు గుర్తుచేసుకున్నారు. అనేక మంది పోరాటాల్లో పాల్గొని చేసిన త్యాగాలు వృథా కాకుండా రాష్ట్రం అభివృద్ధి పథంలో కెసిఆర్ నాయకత్వంలో సాగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, బాలకృష్ణారెడ్డి, వెంకటేష్ గౌడ్, దేవేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్,సదానంద రెడ్డి, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, సూర్యనారాయణ, చంద్రారెడ్డి, అయూబ్, కుంటి మల్లేష్,స్థానిక ప్రజలు, యువత, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## గుమ్మడిదల భూ బాధితులకు న్యాయం జరిగే వరకు వెంటే ఉంటా: హరీష్ రావు



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్)గుమ్మడిదల సర్వే నెంబర్ 109 భూమి విషయంలో న్యాయం జరిగే వరకు బాధిత రైతులకు తాను తోడుంటానని మాజీ మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు హరీష్ రావును కలిసి తమ సమస్యలు వివరించారు. రైతుల వేదన విన్న హరీష్ రావు వెంటనే కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు.గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఒక్కో రైతుకు 600



గజాల భూమిని ఇవ్వాలని నిర్ణయించామని, దాని విలువ సుమారు 60 లక్షలు, నేటి ప్రస్తుత విలువ 2 కోట్లు ఉంటుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా లగచర్లలో రైతులకు పరిహారం చెల్లించి ఉద్యోగాలు ఇచ్చినట్లు, అదే తరహాలో గుమ్మడిదల రైతులకూ న్యాయం జరగాలని కలెక్టర్‌ను కోరారు.ప్రస్తుత ప్రభుత్వం పరిహారం అంశంలో గ్రామ పంచాయతీలో మూడు రెట్లు, మున్సిపల్ పరిధిలో రెండు రెట్లు ఇవ్వాలని చెబుతోందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుత భూమి విలువ 7.5 లక్షల రూపాయలు కాబట్టి మున్సిపల్ ప్రాంతంగా 15 లక్షల పరిహారం ఇస్తామని చెప్పారు. అయితే రైతుల అసలు నష్టానికి ఇది సరిపోదని, తగిన పరిహారం, ఉద్యోగంతో పాటు పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తానని హరీష్ రావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి రాష్ట్ర నాయకులు బాల్ రెడ్డి, వెంకటేశం గౌడ్, మండల పార్టీఅధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజేష్, నాయకులు బాలకృష్ణారెడ్డి దేవేందర్ రెడ్డి, రాజశేఖర్, మంగయ్య, మల్లేష్ గౌడ్, సదానంద రెడ్డి, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి ఆంజనేయులు యాదవ్, సూర్యనారాయణ, చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, మల్లేష్, మోహన్, బీరప్ప, నారాయణ యాదవ్, పెంటయ్య, రాజు,రైతులు పాల్గొన్నారు.

## నూతన ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు




పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్): ఈ రోజున మామునుర్ ఏసీపీ గా నూతనంగా బాధ్యతలు చేబట్టిన ఎన్ వెంకటేష్ నీ మర్యాద పూర్వకముగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన లికడిదెల కట్టస్వామి యాదవ్ (కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరంగల్ జిల్లా )మందడి లక్ష్మారెడ్డి (కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి )కడారి శ్రీనివాస్ యాదవ్ (ఏఐసీసీ ఏంట్రోల్ సభ్యులు)గుండేటి ఎల్లయ్య (మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు) పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్సు ఫలితాల్లో మంచాల కృష్ణ హర్షిత్ కు193వ రాష్ట్ర ర్యాంకు



సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ) : ఈరోజు విడుదల చేసిన జే ఈ ఈ అడ్వాన్స్ ఫలితాలలో కడప ఎన్ జి ఓ కాలనీ కి చెందిన మంచాల కృష్ణ హర్షిత్ జనరల్ కేటగిరీ లో ఆల్ ఇండియా 193 వ ర్యాంకు సాధించారు. తండ్రి ఈశ్వర్, జడ్పీ పాఠశాల లో గణిత ఉపాధ్యాయుడు గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి రాధిక గృహిణి. తమ కుమారుడు కృషి, పట్టుదల తో మంచి ర్యాంకు సాధించినందుకు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. సాఫ్ట్వేర్ రంగంలో అత్యున్నత నైపుణ్యం పొంది ఏ ఐ లో ఉన్నతం గా రాణించాలి అన్నది తన లక్ష్యం అని ర్యాంకర్ మాంచాల కృష్ణ హర్శిత్ తెలిపారు.

## నిత్య పూజ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



సిద్ధవటం, మండలం విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ) : శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం వంతాటిపల్లి గ్రామం,సిద్ధవటం మండలం వైయస్సార్ కడప జిల్లాకు సంబంధించి ఈ రోజు హుండీలను లెక్కించ గా 1,08,353/-ఆదాయం వచ్చింది.(ఈ ఆదాయం అనగా 28.03.2025 నుండి 02.06.2025 వరకు) ఈ కార్యక్రమం లో దేవాదాయ ధర్మ దాయశాఖ శ్రీ కొండ గంగమ్మ దేవస్థానము, నంది మండలము కార్యనిర్వహాణాధికారి మారుతి ప్రసాద్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. శ్రీధర్,సిద్ధవటం పోలీస్ వారు శివ ప్రసాద్ రెడ్డి, జ్యోతి వెంకట సుబ్బారెడ్డి,ఆలయ సిబ్బంది చంద్ర,అర్చకులు సుబ్రమణ్యం శర్మ,వంతాటి పల్లి గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన సిద్ధవటం టిడిపి నేతలు



సిద్ధవట మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు మరియు కడప జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సవితమ్మను సోమవారం ఉదయం పెనుగొండ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల జరిగిన మహానాడు కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన మంత్రివర్యులను సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష, ఎక్స్ జెడ్పిటిసి చలమయ్య యాదవ్.సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు ,తదితరులు శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేయడమైనది.

## క్యాబినెట్ సమావేశంలో ఆర్ఎంపీల సమస్య చర్చించాలి : కొండి శెట్టి సురేష్



విజయవాడ, శుభోదయం న్యూస్: భారత దేశంలో గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పైసలు లేకున్నా ప్రథమ చికిత్స చేసే గ్రామీణ వైద్యులు ప్రజలు దేవుడితో సమానంగా భావిస్తారు భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు భారతదేశంలో ఎన్ని విధాలుగా అభివృద్ధి చెందినప్పటికీ నేటికీ శాశ్వత పరిష్కారం కానీ సమస్య గ్రామీణ వైద్యుల సమస్య నాయకులు మంత్రులు ఎన్నికల సమయంలో మాత్రమే గ్రామీణ వైద్యులను సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటారు అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం అపాయింట్మెంట్ కూడా ఎవ్వరు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ని నమ్మి మోసపోవడం గ్రామీణ వైద్యులకు ఎన్నో సంవత్సరాలుగా జరుగుతున్నది నేటికి గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు సమస్యను పరిష్కరిస్తారని ఆశగా ఎదురు చూస్తున్నరు పేదవాడికి ప్రథమ చికిత్స భారత దేశవ్యాప్తంగా 75% ఒక గ్రామీణ వైద్యులు మాత్రమే చేయుచున్నారు డాక్టర్లు లేని మండలాలు వేల సంఖ్యలో ఉన్నాయి ప్రజలు నమ్మకం గ్రామీణ వైద్యుడు ప్రజలు కోరుకునేది గ్రామీణ వైద్యుడు చేత ప్రథమ చికిత్స కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కార్పొరేట్ ఆసుపత్రుల స్థాపించి లక్షల బిల్లులకు భయపడి ప్రజలు మొదటగా వైద్యం కోసం గ్రామీణ వైద్యుడు దగ్గరికి మాత్రమే వెళతారు నాటి నుండి నెట్వర్క్ నిస్వార్థ సేవ చేయుచున్న గ్రామీణ వైద్యులు కుటుంబ సభ్యుల వలె ప్రజలతో కుటుంబ సభ్యులుగా ఉంటూ ప్రభుత్వం చేయుచున్న మంచి పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఒక కుటుంబ సభ్యుని వలె ప్రజలకు తెలియజేస్తారు ప్రజల చేత ప్రజా డాక్టర్ గారు పిలవబడే గ్రామీణ వైద్యులు ప్రజల మండలాలతో ప్రజల ఆశీస్సులతో నేటికీ జీవనం సాగించుచున్నారు కార్పొరేట్ ఆసుపత్రి యాజమాన్యాలు కోట్లు ఖర్చుపెట్టి గ్రామీణ వైద్యుల వ్యవస్థను తొలగించాలని నిర్మూలించాలని న్యాయస్థానాలను ఆశ్రయించినప్పటికీ ప్రజల మద్దతుతో ప్రజలకు ప్రథమ చికిత్స వైద్యం చేయుచున్నరు గ్రామీణ వైద్యులను తొలగించడం కష్టసాధ్యమని తెలపడం జరిగింది. కొందరు స్వార్ధపరులు కార్పొరేట్ ఆసుపత్రి యాజమాన్యం కొందరు అవినీతి అధికారులు తో కలిసి గ్రామీణ వైద్యుల మీద దాడులు చేయించి భయభ్రాంతులకు గురి చేయుచున్నారు న్యాయస్థానానికి ఆధారాలు సేకరించుట కొరకు కొందరు అధికారులు కార్పొరేట్ ఆసుపత్రుల యజమానులతో కుమ్మక్కు అయి గ్రామీణ వైద్యుల మీద దాడులు నిర్వహించి వారి మీద కేసులు బనాయించి గ్రామీణ వైద్యుల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు చేయుచున్నారు నిత్యం ప్రజా సేవలో ప్రథమ చికిత్స చేయు ప్రాణాలు సైతం లెక్కచేయక కుటుంబాన్ని సైతం వదిలి ప్రజలకు ప్రజలు చికిత్స చేయుచున్న గ్రామీణ వైద్యులను ఎన్ని విధాలుగా భయభ్రాంతులకు గురి చేసినప్పటికీ కొందరు అవినీతి అధికారులు దొంగ నాయకులు రౌడీ లు ప్రభుత్వం నికి వ్యతిరేకంగా పని చేయు దళాలు కొందరు స్వార్ధపరులు బెదిరించి నప్పటికీ నవ్వుతు ప్రజల సహకారంతో వారి జీవనం సాగించు చున్నారు అని జాతీయ ఆర్ఎంపీ పీ ఎంపీ సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు విజయవాడ తన కార్యాలయంలో ఒక ప్రకటన లో తెలియ చేశారు.

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

:జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి తెలంగాణ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రతి అంశం లోను నెంబర్ ఒన్ కావాలంటే శాంతి భద్రతల పరిరక్షణ ప్రధానమని అందుకోసం జీడిమెట్ల పోలీస్ సిబ్బంది తమ వంతు బాధ్యతగా శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలనీ అన్నారు.ఆవిర్భవ వేడుకలు లో పోలీసు బృందం పాల్గొన్నారు

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలు.. జాతీయ జెండా ఆవిష్కరించిన కూన శ్రీశైలం గౌడ్

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొనికుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరంస్వరాష్ట్ర సాధనలో ప్రాణత్యాగులైన అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధన ఏర్పాటుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ కి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. తెలంగాణ ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియామ్మకు తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు.. స్వరాష్ట్ర సాధనలో సబ్బండా వర్గాలు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు కలలుగానే మిగిలిపోయాయని అన్నారు.. తెలంగాణ రాష్ట్రం పుష్కరకాలంలో అడుగులువెస్తున్న క్రమంలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రజాపాలనలో కార్యరూపం దాలుస్తున్నాయని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, కాంగ్రెస్ మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బీసి సెల్, ఎస్సి సెల్,మైనారిటీ సెల్,లేబర్ సెల్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, సేవదళ్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్,ప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## తలకిందులైన జాతీయ జెండా.. ముచ్చటగా రెండోసారి ఇది..

:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ వద్ద ఇందిరా గాంధీ కట్ట దగ్గర జాతీయ జెండాను కాంగ్రెస్ నాయకులు చూసుకోకుండగా తలకిందులుగా ఎగరవేశారు. తలకిందులుగా ఉన్న జెండాను గమనించి మళ్లీ జెండాను కిందికి దింపి సరిచేసి తిరిగి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అయినప్పటికీ జెండాకు అవమానం జరిగిందని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా జాతీయ జెండాకు అవమానం జరగడం ఇది రెండోసారి అని ప్రజలు అంటున్నారు.జాతీయ జెండాకు అవమానం చేయడం చట్టరీత్యా నేరం.. త్రివర్ణ పతాకాన్ని తలకిందులుగా ఆవిష్కరించి అవమానించిన కాంగ్రెస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# దేవరకద్రలో రెపరెపలాడిన జాతీయ జెండాలు..

: దేవరకద్ర మండల కేంద్రంలో సోమవారము తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రజలు నాయకులు ఘనంగా జరుపుకున్నారు. తాహ సిల్దార్ కార్యాలయం వద్ద కృష్ణయ్య, ఎంపీడీవో కార్యాలయం వద్ద శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై నాగన్న, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శరత్ చంద్ర, మున్సిపల్ కార్యాలయం వద్ద లక్ష్మారెడ్డి, ఎంఈఓ కార్యాలయం వద్ద బలరాం, అనుష కాన్వెంట్ హై స్కూల్ వద్ద మణెమ్మ తిప్పారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కట్ట వద్ద సయ్యద్ ఫరూక్ అలీ, బి ఆర్ఎస్ జండా కట్ట వద్ద జెట్టి నరసింహారెడ్డి, మహిళా సమైక్య భవనం వద్ద రమణ, రైతు వేదిక భవనం వద్ద రాజేందర్ అగర్వాల్, మార్కెట్ కార్యాలయం వద్ద చైర్మన్ కథలయ్య, ఎమ్మెల్యే కార్యాలయం వద్ద చైర్మన్ కథలయ్య, పశువుల ఆస్పత్రి వద్ద డాక్టర్ ప్రవీణ్ కుమార్, వివిధ వాడలో జాతీయ జెండాలను ఎగరవేశారు.

# దేవాలయంలో భక్తులు అన్నదానం..

): మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన చెన్నకేశవ స్వామి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని దీనిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి వారము ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు నాగభూషణం పాలక మండలి సభ్యులు ఆలయ సిబ్బంది వారు భక్తులు పాల్గొన్నారు.

## నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం

### అమరవీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం

### అమరవీరుల త్యాగాలు మరువలేనివి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరియు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి అనంతరం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ మొదటగా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మకు తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఎంతో మంది ప్రాణత్యాగం చేయడం జరిగిందని అమరవీరులకు నివాళులు అర్పించడం ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ఏర్పాటు చేసిన పోస్టర్ ను పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించి నాయకులు, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని అనంతరం మెప్మా ఎస్ ఎస్ హెచ్ సంఘం మహిళలకు 2 కోట్ల 69 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్, మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఓబిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.... జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మట్ట రాగమయి...

తెలంగాణరాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో దేశభక్తి ప్రతీకగా 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండాని ఆవిష్కరించారు. అనంతరం సత్తుపల్లి రింగ్ సెంటర్లో అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. సత్తుపల్లి పట్టణంలో రహదారిపై ఉన్న ప్రముఖుల విగ్రహాలకు పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు. దేశ సేవలో పాలుపంచుకున్న మహానుభావులు త్యాగాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుద్ధుడి విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని చాటారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం మహోన్నత, సేవా పతకాలను ప్రకటించింది. ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లోని పెద్దపల్లి జోన్ డి సి పి పుల్ల కరుణాకర్ తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపిక కావడం జరిగినది. పెద్దపల్లి డి సి పి సోమవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్బంగా తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపికైన పెద్దపల్లి డి సి పి పుల్ల కరుణాకర్ ని సి పి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ లో అంకిత భావంతో, నీతి నిజాయితీగా విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని తెలిపారు. ఉత్తమ సేవా పతకాలు అందుకున్న అధికారులు మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## అమర వీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ:నీలం మధు ముదిరాజ్

ఎన్నో సంవత్సరాల అలుపెరుగని పోరాటం,ఎందరో అమరవీరుల త్యాగాలకు గుర్తు తెలంగాణ రాష్ట్రమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చిట్కుల్లోని ఎన్ఎంఆర్ కార్యాలయంలో, చిట్కుల్ అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజల పట్ల వివక్షతను వ్యతిరేకిస్తూ నీళ్లు, నిధులు, నియామకాలు, స్వపరిపాలన నినాదాలతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసి తొలి, మలి దశ ఉద్యమాలలో ఎంతో మంది తమ ప్రాణాలను అర్పించి స్వరాష్ట్ర కలను సాకారం చేశారని కొనియాడారు. తెలంగాణ గడ్డ పోరాటాలకు అడ్డ అని పదేండ్ల బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన తెలంగాణ ప్రజానీకం తెలంగాణ రాష్ట్ర కలని సాకారం చేసి తెలంగాణ ఆకాంక్షలకు

## మిజోరాంలో భారీ వర్షాలు.. పాఠశాలలు మూసివేత



ఐజ్వాల్ : మిజోరాంలో కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. ఇళ్లల్లోకి విపరీతంగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో విద్యార్థుల భద్రతరీత్యా సోమవారం (జూన్ 2) పాఠశాలల్ని మూసివేయాలని అధికారులు ఆదేశించారు. భారత వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐజ్వాల్ డిప్యూటీ కమిషనర్ ఇటి లాల్రెంపుయా ప్రకటించారు. కాగా, ఆదివారం రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి లల్దుహోమా ఐజ్వాల్‌లో సిఎం కాన్ఫరెన్స్‌లో హాలులో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల డిప్యూటీ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల విపత్తు నిర్వహణ సంస్థలకు తగిన నిధులను కేటాయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే వర్షాల వల్ల ప్రభావితమైన బాధితులకు తక్షణమే సహాయం అందించాలని.. వాటికి సంబంధించి సహాయ నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విపత్తు నిర్వహణ, పునరావాస శాఖ (డిఎం అండ్ ఆర్) పర్యవేక్షణలో విపత్తు ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని ఆయన సూచించారు. భారీ వర్షాల వల్ల మిజోరాంలో 211 ప్రదేశాల్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉంది. 60 ఇళ్లు ధ్వంసమయ్యాయని విపత్తు నిర్వహణ, పునరావాస శాఖ వెల్లడించింది. ఇక ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉన్నందున 96 కుటుంబాలను ఖాళీ చేయించారు. 83 రోడ్డు రాకపోకలకు అడ్డంకులు ఏర్పడ్డాయి. 4 రిటైనింగ్ వాల్స్ కూలిపోయాయి. ఒక విద్యుత్ స్తంభం కూడా కూలిపోయింది. రెండు చోట్ల కొండచరియలు విరిగిపడడంతో నలుగురు మరణించారు. నదీ తీర నివాస ప్రాంతాలలో నీటిమట్టాలు పెరిగాయని విపత్తు శాఖ వెల్లడించింది. ఈశాన్య భారతంలో వర్షాలు ఎక్కువగా పడే అవకాశం ఉంది. అస్సాం, మణిపూర్, త్రిపుర, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తాయి. వరదలు, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. ఇక అస్సాంలో కొండచరియలు విరిగిపడడం వల్ల ఐదుగురు మృతి చెందారని అస్సాం మంత్రి జయంత మల్లబరువా వెల్లడించారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లక్షల రూపాయల నష్టపరిహారాన్ని ప్రకటించింది.ు

## భారత్‌లో విద్యుత్ కార్ల తయారీపై టెల్సాకు ఆసక్తి లేదు




న్యూఢిల్లీ : భారత్‌లో విద్యుత్ కార్ల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు టెల్సా సుముఖంగా లేదని కేంద్ర పరిశ్రమల మంత్రి కుమారస్వామి ప్రకటించారు. అయితే ఆ సంస్థ దేశవ్యాప్తంగా కార్ల షోరూమ్స్‌ను ప్రారంభించవచ్చని అన్నారు. భారత్‌లో విద్యుత్ కార్ల తయారీని ప్రోత్సహించే పథకానికి సంబంధించి మార్గదర్శకాలను ఆవిష్కరించేందుకు సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టెల్సా భారత్‌లో కార్ల షోరూమ్‌లను ప్రారంభించేందుకు మాత్రమే ఆసక్తి చూపుతున్నారని అన్నారు. అంతర్జాతీయ సంస్థలైన మెర్సిడెస్ బెంజ్, స్కోడా–వోక్స్‌వాగన్, హుండారు మరియు కియాలు భారత్‌లో విద్యుత్ కార్లను తయారు చేసేందుకు ముందుకు వచ్చాయని అన్నారు. విద్యుత్ కార్ల తయారీని ప్రోత్సహించే అంశంపై భాగస్వామ్యులతో జరిగిన మొదటి రౌండ్ చర్చల్లో టెల్సా ప్రతినిధి పాల్గొన్నారని, రెండవ, మూడవ రౌండ్ చర్చలకు ఆయన హాజరుకాలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై వారు ఆసక్తిగా లేరని పేర్కొన్నాయి. కంపెనీ బాధ్యతల కారణంగా తన భారతదేశ పర్యటన ఆలస్యమైందని గతేడాది ఏప్రిల్‌లో టెస్లా సిఇఒ మస్క్ పేర్కొన్నారు. టారిఫ్‌లను తప్పించుకునేందుకు భారత్‌లో కార్ల కంపెనీని ప్రారంభిస్తే.. అది అమెరికాకు అన్యాయం చేసినట్లే అవుతుందని అమెరికా అధ్యక్షులు ట్రంప్ గతంలో పేర్కొన్న సంగతి తెలిసిందే.

## దేశవ్యాప్తంగా నాలుగు వేల కరోనా కేసులు..

### ఒక్కరోజులోనే నలుగురు మృతి



న్యూఢిల్లీ : దేశంలో కరోనా కేసులు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. సోమవారం ఉదయం 8 గంటల సమయానికి దేశవ్యాప్తంగా 3,961 కోవిడ్ కేసులు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఆదివారంనాటికంటే.. సోమవారం నాటికి 203 కొత్త కరోనా నమోదయ్యాయని ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. కరోనావల్ల ఒక్క ఆదివారం రోజే ఢిల్లీ, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాల్లో నలుగురు చనిపోయారు. ఈ ఏడాది జనవరి నుంచి కరోనావల్ల 32 మంది చనిపోయారని ఆరోగ్య మంత్రిత్వశాఖ లెక్కలు తెలిపాయి. ప్రస్తుతం అత్యధికంగా కోవిడ్ కేసులు దేశ రాజధాని ఢిల్లీలో 483, కేరళలో 1,435, మహారాష్ట్ర 506, పశ్చిమబెంగాల్ 331 కేసులు నమోదయ్యాయి. కాగా కోవిడ్ కేసుల వల్ల తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ సూచించారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలైన ఆక్సిజన్ ప్లాంట్స్, ఐసియు బెడ్స్ వంటి వాటిపై సమీక్షించినట్లు ఆయన తెలిపారు. కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలు ఉంటే వారిని వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాలని, డాక్టర్ చెప్పిన విధంగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని కర్ణాటక ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రభుత్వ ప్రయివేటు స్కూళ్లకు సర్క్యులర్ జారీ చేసింది.

## వర్షాల కారణంగా కర్ణాటకలో 71 మంది మృతి



కర్ణాటక : ఏప్రిల్ 1 నుండి ఇప్పటివరకు కర్ణాటకలో వర్షాల కారణంగా మొత్తం 71 మంది మరణించారు. ఈ కాలంలో 48 పిడుగులు, తొమ్మిది చెట్లు కూలిపోయిన సంఘటనలు, ఐదు ఇళ్ళు కూలిపోయిన కేసులు, నాలుగు నీట మునిగిన సంఘటనలు, కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించారు. ఒక విద్యుత్ షాక్ కేసు కూడా నమోదు అయింది. అంతేకాకుండా, 702 జంతువులు నష్టపోయాయి. 2,068 ఇళ్ళు దెబ్బతిన్నాయి. వీరిలో కొంతమంది ఇళ్ల యజమానులకు పరిహారం ఇప్పటికే పంపిణీ చేయబడింది. వర్షాకాలం రాకముందే కురిసిన అధిక వర్షాల కారణంగా దాదాపు 75 ఇళ్ళు పూర్తిగా దెబ్బతినగా, 1,993 ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిన్నాయి. "మొత్తం 15,378.32 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. దాదాపు 11,915.66 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 3,462 హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. పంట నష్టం వివరాలను పరిహార సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయడానికి అందించారు, పరిహార చెల్లింపు ప్రక్రియ పురోగతిలో ఉంది" అని రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పారు.

# విద్యార్థుల వీసాల విలాపం



అగ్రరాజ్యం అమెరికాలో విదేశీ, ముఖ్యంగా భారతీయ విద్యార్థుల భవిష్యత్ అయోమయంలో పడింది. వీసా రద్దు చేయడం, ఒపిటిపై ఆంక్షలు విధించడం, ఫెడరల్ నిధుల కోతలు వంటివి ఆందోళనకు దారితీస్తున్నాయి. తాజాగా విద్యార్థుల వీసాల ఇంటర్వ్యూలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అమెరికాలోని కొన్ని విశ్వవిద్యాలయాల్లో అమెరికా వ్యతిరేక, హమాస్ అనుకూల భావజాలం పెరిగిపోతోందని, చైనా కమ్యూనిస్టు పార్టీతో కొంతమంది విద్యార్థులకు సంబంధాలు ఉంటున్నాయని ఇలా అనేక ఆరోపణలపై అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాలను అమెరికా ఇమ్మిగ్రేషన్ విభాగం అధికారులు క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. అయితే ఈ పరిశీలనకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసే వరకు వీసాల బుకింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా అధికార యంత్రాంగం ప్రకటించింది. వీసాకు దరఖాస్తు ఫారమైన డిఎస్ 160 ద్వారా 201112 నుంచే సోషల్ మీడియా ఖాతాలను అడుగుతున్నారు. అయితే దరఖాస్తుదారుల ఖాతాలన్నిటినీ వేగంగా తనిఖీ చేసే విధానం ఇంకా లేకపోవడంతో ఎప్పుడు వీసాల ఇంటర్వ్యూలు ఉంటాయో తెలియడం లేదు. అమెరికా యూనివర్శిటీలు ఆగస్టు డిసెంబర్, జనవరి మే సెమిస్టర్లకు రెండుసార్లు ప్రవేశాలు కల్పిస్తాయి. సాధారణంగా భారతీయ విద్యార్థులు ఆగస్టు డిసెంబర్ సెమిస్టర్‌నే ఎంపిక చేసుకుంటారు. దీంతో ఆరునెలల ముందునుంచే వీసా కోసం ప్రయత్నిస్తుంటారు. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్1వీసాను నాన్ఇమ్మిగ్రెంట్ వీసా అంటారు. అమెరికాలో పూర్తికాలం విద్యకు ఈ వీసా అవకాశం కల్పిస్తుంది. 2023 లో 1.03 లక్షల మంది భారతీయ విద్యార్థులకు వీసాలు అందగా, 202324 లో ఎఫ్1 వీసాలను భారీగా తగ్గించారు. 2024లో మొదటి 9 నెలల్లోనే భారతీయ విద్యార్థులు 38% మందికి అమెరికా వీసాలు తిరస్కరించింది. ఈ ఏడాది తొలి సెమిస్టర్ కోసం దాదాపు 78 వేల మంది వీసా కోసం దరఖాస్తు చేసుకోగా, ఇప్పటివరకు 24 వేల మందికి ఇంటర్వ్యూ తేదీలు వచ్చాయి.

కొందరికి ఇంటర్వ్యూలు జరిగాయి. ఇందులో 6 వేలమంది వివిధ కారణాలవల్ల తిరస్కరణకు గురయ్యారు. ఇక 54 వేల మంది ఇంటర్వ్యూ తేదీ కోసం ఎదురు చూస్తున్నారు. అమెరికా అనుసరించే సోషల్ మీడియా వెట్టింగ్ విధానం విదేశీ విద్యార్థుల వీసా ప్రక్రియపై పెను ప్రభావం చూపనుంది. అంతేకాదు అమెరికా యూనివర్శిటీలపై ఆర్థిక భారం కూడా పడుతుంది. భారత్ నుంచి ఏటా 7 లక్షల మంది విదేశీ విద్యకు వెళ్తున్నారు. ఇందులో 3 లక్షల మంది అమెరికాకే వెళు _న్నారు. మన విద్యార్థులు చదువుకోసం ప్రతి ఏటా రూ. లక్ష కోట్లు చెల్లిస్తున్నారని భారత విదేశీ మంత్రిత్వశాఖ తెలియజేసింది. ఏటా భారత్ నుంచి వెళ్లే విద్యార్థుల్లో 40 వేల నుంచి 50 వేల మంది తెలుగువారే ఉండేవారు. అయితే అక్రమ వలసదారులను పట్టుకుని తిరిగి పంపించడం ప్రారంభించాక పార్ట్‌టైమ్ చేస్తున్న భారత విద్యార్థుల సంఖ్య బాగా తగ్గింది. ఏటా వెళ్లే వారిలో 50% అమెరికా చదువులను వాయిదా వేసుకోవలసి వచ్చింది. గత ఏడాది 2.7 లక్షలకు పైగా భారత విద్యార్థులు అమెరికాలో నమోదయ్యారు. దీనివల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు 43.8 బిలియన్ డాలర్ల (రూ. 3,73,982 కోట్లు) ఆదాయం సమకూరింది. 202324లో 10 లక్షలకు పైబడిన విదేశీ విద్యార్థుల వల్ల అమెరికాకు దాదాపు 4400 కోట్ల డాలర్ల సంపద సొంతమైంది. 3.78 లక్షల ఉద్యోగాల కల్పన సాధ్యమైంది. అమెరికా వర్శిటీల్లో చదువుకున్న విదేశీయుల్లో చాలా మంది అక్కడే స్టార్టప్‌లు, ఇతర వ్యాపారాలు నెలకొల్పుతూ స్థానిక ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. అమెరికాలో చదువుకున్న అంతర్జాతీయ విద్యార్థుల్లో భారతీయులు మొదటి స్థానంలోను, చైనీయులు రెండో స్థానంలోను ఉన్నారు. 2023 24 సంవత్సరంలో చైనా నుంచి 2 లక్షల 70 వేలమంది విద్యార్థులు అమెరికా చదువులకు వెళ్లారు. అమెరికాలో ఉన్న విదేశీ విద్యార్థుల్లో నాలుగోవంతు చైనీయులే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూలను తాత్కాలికంగా నిలిపివేయడంపై చైనా స్పందించింది. అంతర్జాతీయ విద్యార్థులతో సహా చైనా విద్యార్థుల చట్టబద్ధమైన హక్కులు, వారి ప్రయోజనాలను కాపాడాలని అమెరికాను కోరింది. ఇరుదేశాల మధ్య విద్యాపరమైన విషయాల్లో ఎలాంటి అడ్డంకులు రాకుండా చూసుకోవాలని సూచించింది. అంతర్జాతీయ విద్యార్థుల అడ్మిషన్ల పైన, వారి ట్యూషన్ ఫీజుల పైన ఆధారపడిన అమెరికా విశ్వవిద్యాలయాలకు ట్రంప్ సర్కారు విధానాల వల్ల ఆర్థిక కష్టాలు మరింత ఎక్కువ కానున్నాయి. ఇటీవలే హార్వర్డ్ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలపై ట్రంప్ సర్కారు నిషేధం విధించడం లక్షలాది మంది విద్యార్థుల కలలను చెరిపివేస్తోంది. ఇంతేకాకుండా క్లాసులకు గైర్హాజరైతే వీసాలు రద్దంటూ మరో కఠోర నిర్ణయాన్ని తెరపైకి తీసుకువచ్చారు. ఈ పరిణామాలన్నిటి నేపథ్యంలో అమెరికాలో సగటు భారతీయ విద్యార్థి పరిస్థితి ఏమిటి? అన్న ప్రశ్న ఎదురవుతోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారతదేశంలో విద్యార్థులు చదువులకోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉందా? అమెరికా అధ్యక్షుడి సలహా సంఘం మాజీ సభ్యుడైన అజయ్ భుటోరియా తాజా పరిణామాలపై స్పందిస్తూ కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల ఇంటర్వ్యూలను అమెరికా నిలిపివేయడం ముఖ్యంగా భారతీయ విద్యార్థులకు ఆందోళన కలిగించే అంశమని వ్యాఖ్యానించారు. ఎంతో మంది భారతీయ విద్యార్థుల చదువుల కలలను భగ్నం చేస్తుందన్నారు.

# ఉద్యమకారులకేదీ ఊరట?



రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా తలపెట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిమగ్నమైంది. అవతరణ దినం జూన్ 2న వితరణ, ఆదరణల జాబితా రెడీ చేస్తోంది. రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు వగైరా పంపిణీ చేయనుంది. తెలంగాణ ఉద్యమంలో ముఖ్యభూమిక పోషించిన కవులు, కళాకారులు, ప్రముఖులను గౌరవించుకోనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వారికి రూ. ఒక కోటి చొప్పున చెక్కులు, ఫ్యూచర్ సిటీలో 300 గజాల వంతున ఇంటి స్థలాల ప్రొసీడింగ్స్ సికిందరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో అందజేస్తారు. స్వరాష్ట్ర సాధన పోరాటాల్లో కేసులు, జైలు పాలైన తెలంగాణ ఉద్యమకారులకు అదే 'చెయ్యి' తో నివేశనా స్థలాల పంపిణీ ప్రారంభించి అవతరణ దినోత్సవాన్ని సార్థకం చేయాలి రేవంతన్నా. డజను వందల మంది ప్రాణత్యాగం.. వేలాది మంది జైలు జీవితం.. వర్ణనకు అందని వెతల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జూన్ 2. ఆ రోజటి వితరణ, ఆదరణ జాబితాలో స్వరాష్ట్ర ఉద్యమకారులకు ప్రోత్సాహకాల అంశం జాడ ఉండాలి. వారికి ఊరట, ఉపశమనం, గౌరవం, గుర్తింపు దక్కాలి. కెసిఆర్ చేయలేనివి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సర్కారు చేయాలి. ఎలాగూ డబ్బులతో ముడిపడినవి అంటేనే విసుక్కుంటున్న ప్రజాప్రభుత్వం కనీసం ఆర్థికేతర ప్రయోజనాలైనా తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులకు, ఉద్యమ కాలం ఆసాంతం అలుపెరుగని రిపోర్టింగ్ చేసిన తెలంగాణ పాత్రికేయులు అందరికీ బేషరతుగా ఒనగూర్చాలి. మచ్చుకు సిహెచ్ వెంకట నర్సింగారావు, గాడిచెర్ల దేవయ్య ముదిరాజ్, ఉల్లి యాది మల్లేశ్ యాదవ్%ొ% నాటి ఉమ్మడి కరీంనగర్, నేటి రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన టి(బి)ఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు. తెలంగాణ సాధన సమరాంగణాన 2009లో ఉద్యమ కేసులతో వాళ్ళు జైలు జీవితం గడిపారు. వారిలాగే రాష్ట్రం నలుమూలలా వేలాది మంది తమ వ్యక్తిగత జీవితాల్లోని ప్రైమ్‌టైమ్‌ను తెలంగాణ కోసం పణంగా పెట్టారు. బిఆర్ఎస్ అనే కాదు కాంగ్రెస్, బిజెపి సహా అన్ని రాజకీయ పక్షాలు, సంస్థల వారూ తెలంగాణ స్వాతంత్ర్యం కోసం ఫీల్డులో పోరాడారు. తన పార్టీ వారికీ మేలు జరిగేలా, తన పర భేదం లేకుండా మొత్తంగా తెలంగాణ ఉద్యమకారులు అందరినీ అధికారికంగా గుర్తించి ఆదరించడానికి సరాసరి రెండు పర్యాయాల పాలనా కాలం కెసిఆర్ ప్రభుత్వానికి సరిపోలేదు. మరుగున పడిన తెలంగాణ ఉద్యమకారుల నివేశనా స్థలాల ఫైలునూ వెంటనే ముందర వేసుకోవాలి. కేసులై జైలు కెళ్ళిన తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులకు ఒకే చోట ఫోర్త్ సిటీలో ప్లాట్లు ఇవ్వాలి. ఉద్యమ సారథిగా తెలంగాణ తొలి సిఎం కెసిఆర్ చేయలేకపోయిన మేలు చేసి చూపించాలి. జూన్ 2 జాబితాలో ఈ అంశాన్ని సత్వరం చేర్చాలి. ఆ రోజు నిర్దిష్ట కాలావధితో ఓ విధాన ప్రకటన చేసి, అవతరణ వేడుకలను సుసంపన్నం చేయాలి. ఎన్నెన్నో ఉద్వేగాల జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవం. తెలంగాణ రాష్ట్రం అయ్యాక మొదటిసారి ఏలుబడిలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇది రెండో అవతరణ దినం. ఫస్ట్ టైం అధికారంలోకి వచ్చాక జూన్ 2 కేవలం ఆరు నెలల్లో తలుపు తట్టింది. అప్పటికి సెట్ రైట్ అవ్వాల్సినవి ఉండేవి. అందువల్ల ఆయా వర్గాలవారు అర్థం చేసుకున్నారు. అలాంటి వాళ్ళలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఉన్నారు. సమైక్య పాలనలో ఎందరో ఒకటికిమించి అనేక కేసుల్లో నిందితులుగా పోలీసు రికార్డుల్లోకి ఎక్కారు. అరెస్టు, జైలూ తప్పని తెలంగాణ వాదులు చాలా మందే. ఒక లెక్క ప్రకారం చూస్తే 2009 డిసెంబర్ 9 నుంచి 2014 జూన్ 2 వరకు (రాష్ట్రం ఏర్పడే వరకు) 2254 కేసులు రిజిస్టర్ అయినట్టు అంచనా. ఆ కేసుల్లో ఉన్న వాళ్ళలో ప్రొఫెషనల్స్‌గా పొలిటీషియన్లతో పాటు, విద్యార్థి, నిరుద్యోగ వివిధ రంగాల సాధారణ పౌరులూ రకరకాల కష్టాలు ఎదుర్కొన్నారు. అప్పటి కేసుల వ్యతిరేక ప్రభావం వ్యక్తిగత జీవితాలపై తీవ్రంగా ప్రసరించింది. పాసుపోర్టు వంటివి సమయానికి అందక చెప్పుకోలేని బాధలు చవిచూశారు. అమరులైన వారి 1200 కుటుంబాలు సహా కేసులు, రిమాండ్ అయిన వారి కుటుంబాలూ ఎన్నో వేదనలుపడ్డాయి. అలాంటి వారి కష్టంతో సొంత రాష్ట్రం కల 2014 జూన్ 2న ఎట్టకేలకు నెరవేరింది. ముఖ్యంగా ప్రత్యక్ష ఉద్యమంలో అవిశ్రాంతంగా భాగమైన లెక్కకు అందని పౌరుల్లో జైలు జీవితం గడిపిన వేలాది మంది తమ స్వేదం, త్యాగం వృథా కాలేదని గర్వంగా ఫీలయ్యారు. ప్రధానంగా తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా అధికారిక గుర్తింపు కోరుకున్నారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ ఛాంపియన్ కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేయలేనివి ప్రస్తుత సిఎం చేయగలరని చాలా మందిలో నమ్మకం. రేవంత్ రెడ్డి కూడా తమ ప్రజాపాలనలో తన సక్సెస్ సీక్రెట్ అదే కాబోతుందని కడపటి ఎన్నికలకు ముందు నొక్కి చెప్పారు. ఉద్యమ సారథే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయినందున ఉద్యమ భాగస్వాములు అందరికీ మేలు జరుగుతుందని అప్పట్లో ఆశించారు. అయితే 2250 కేసుల వరకు ఉపసంహరణో, వీగిపోవడమో మాత్రం జరిగి ఉంటుంది. అమరులైన కుటుంబాల్లో చిట్టచివరి బాధితులనే గుర్తించలేదనే అపప్రద గత పాలకులు మూటగట్టుకున్నారు. కేసులతో జైలుకెళ్లిన ఉద్యమకారులను ఏదో విధంగా ఆదరించేంతటి పుష్కలమైన సమయం రెండు టర్ముల్లో కావాల్సినంత ఉండింది. కనీసం ఆర్థికేతర ప్రయోజనాలైనా చేకూర్చలేదు. రేవంత్ రెడ్డి పట్టుకున్న అనేక పాయింట్లలో ఇదొకటి. ఉద్యమకారులకు నివేశనా స్థలాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోకి వచ్చిన తొలినాళ్ళలో కేసుల సమాచారం, జైలుకు వెళ్లిన ఉద్యమకారుల వివరాలు సేకరించారు. లాభితులు కాబోయే వారిలో అన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకులు, నిరుద్యోగ యువత తదితరులు ఉంటారు. నిధులతో ముడిపడిన ఇతరత్రా మేళ్ళ మాటెలా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి మానస పుత్రిక ప్రతిపాదిత ఆ ఫోర్త్ సిటీలోనైనా రాష్ట్ర వ్యాప్త ఉద్యమకారులు అందరికీ ఒకేచోట ఇళ్ల స్థలాలు కేటాయించాలి. రాష్ట్ర అవతరణ దినోత్సవాన విధాన ప్రకటనతో దీనిపై కార్యాచరణ వెల్లడించాలి. తద్వారా పార్టీలకు అతీతంగా అందరి మన్ననలు పొందాలి. కెసిఆర్ ఈర్ష్య పడేలా వివిధ వర్గాల వారి కృతజ్ఞతలు ఆస్వాదించాలి. అదే సమయంలో మలిదశ ఉద్యమాన (2001- 2014) రిపోర్టింగ్ చేసిన తెలంగాణ పాత్రికేయులు అందరికీ పనిలో పనిగా ఔదార్యంతో అక్కడే ప్లాట్లు ఇవ్వాలి. అందరిలా జర్నలిస్టులను కూరలో కరివేపాకుగా పరిగణించే పాలకులం తాము కాదని రూఢీ చేయాలి.

# సరిహద్దు ప్రజలకు కేంద్రం భరోసా



పాకిస్తాన్ ఇటీవల జరిపిన దాడులతో జమ్మూకశ్మీర్‌లో ముఖ్యంగా పూంచ్ జిల్లాలోని ఇళ్లు, దుకాణాలు, ప్రార్థనా మందిరాలు తీవ్రంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ధ్వంసమైన ఈ నివాసాలను పునరుద్ధరించుకోడానికి కేంద్రం త్వరలో పరిహార ప్యాకేజీని ప్రకటిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ప్రకటించడం సరిహద్దు నివాసాల ప్రజల్లో ఆశాకిరణం ఉదయించింది. పుంచ్‌లోని బాధిత కుటుంబాలను శుక్రవారం (మే 30) ఆయన పరామర్శించారు. పాక్ ఎలాంటి దాడులు చేసినా సరిహద్దుల్లోని ప్రజలే మొదట గురవుతున్నారన్న విషయాన్ని కేంద్రమంత్రి అమిత్ షా సరిగ్గానే గుర్తించారు. సరిహద్దు వెంబడి గత పదేళ్లలో ఇప్పటిదాకా 9500కు పైగా బంకర్లు నిర్మించామని, పాక్‌తో సంఘర్షణల సమయంలో మూడు రోజులపాటు స్థానికులకు రక్షణ కల్పించడంలో ఇవి కీలకపాత్ర పోషించాయన్నారు. సరిహద్దుల్లో నివసించే ప్రజలకు పాక్ దాడులనుంచి రక్షణ కోసం అండర్‌గ్రౌండ్ షెల్టర్లు భారీ స్థాయిలో నిర్మించడానికి కేంద్రం యోచిస్తోంది. జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఈ నష్టాలను అంచనా వేసే ప్రక్రియలో ఉంది. పూంచ్ జిల్లాకు జరిగిన కష్టనష్టాలపై బిజెపి నియమించిన కమిటీ హెూం మంత్రిత్వశాఖకు ప్రాథమిక నివేదిక సమర్పించింది. పాక్ బాంబుల దాడికి పూంచ్‌లో 690, యురిలో 534 మొత్తం 1500 ఇళ్లు ధ్వంసం అయ్యాయని, మొత్తం 18 మంది ప్రాణాలు కోల్పోగా, ఒక్క పూంచ్‌లోనే 14 మంది మృతి చెందారని నివేదికలో పేర్కొంది. పూంచ్, బారాముల్లా, కుప్వారా, రాజౌరీ ప్రాంతాల్లోని పట్టణాలపై పాక్ బాంబుల దాడులు జరిగాయి. పౌరుల కనీస మౌలిక సౌకర్యాలు బాగా దెబ్బతిన్నాయి. శుక్రవారం అమిత్ షా ఈ బాధిత ప్రాంతాలన్నీ పర్యటించి ప్రజలకు సంఘీభావం తెలిపారు. మృతుల కుటుంబాలకు చెందిన వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. అంతకు ముందు లోక్‌సభ విపక్ష నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధులు బాధితులను పరామర్శించారు. ఈ విధంగా ప్రభుత్వంనుంచి, విపక్షాలనుంచి ప్రతినిధులు వచ్చి భరోసా ఇవ్వడంతో కొంతవరకు తమకు నిబ్బరం కలిగినట్టు సరిహద్దులోని ప్రజలు భావిస్తున్నారు. అలాగే భారత్ పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణకు ఎలాంటి గడువు తేదీ లేదని భారత్ ఆర్మీ ప్రకటించడం మరింత నిబ్బరం కలిగించింది. పాక్ బాంబు దాడులకు చెల్లాచెదురైన సరిహద్దులోని ప్రజలు తమ నివాసాలకు తిరిగి క్రమంగా చేరుకొంటున్నారు. జీవితాలు సాధారణ స్థితికి వస్తున్నాయి. బాధిత కుటుంబాల డిమాండ్లను నెరవేర్చడానికి జమ్మూకశ్మీర్ ప్రభుత్వం సతమతమవుతోంది. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు రూ. 1.2 లక్షల వంతున సహాయం అందించడానికి ప్రయత్నిస్తోంది. అయితే ధ్వంసమైన తమ కాంక్రీట్, బహుళ అంతస్తుల భవనాలను తిరిగి నిర్మించుకోడానికి ఈ మొత్తం ఏమాత్రం సరిపోదని బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఆందోళన నెలకొన్న సమయంలో అమిత్ షా రిలీఫ్ ప్యాకేజీ విషయంలో ఇచ్చిన హామీ బాధితులకు ఆశాకిరణంలా కనిపించింది. మొత్తం 9500 బంకర్లలో జమ్మూ డివిజన్‌లో 8000, కశ్మీర్ వ్యాలీలో 1500లను కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు నిర్మించడం గమనార్హం. అయితే ముఖ్యంగా కశ్మీర్ లోయలో చాలా తక్కువగా ఉన్న జనావాస ప్రాంతాల్లో అకస్మాత్తుగా పాక్ బాంబుల దాడి జరిగితే తక్షణం సురక్షిత స్థావరాలకు చేరుకోవడానికి వీలుగా వ్యక్తిగత బంకర్లు నిర్మించాలన్న డిమాండ్ బాగా వినిపిస్తోంది. పహల్గాంలో పాక్ వత్తాసుతో ఉగ్రవాదుల దాడి జరిగిన తరువాత ఆపరేషన్ సిందూర్‌తో భారత్ బలగాలు గట్టిగానే దాయాదికి బుద్ధి చెప్పాయి. అయితే దీంతో నిబ్బరం పనికిరాదు. పాకిస్తాన్‌కు అన్నివిధాలా అండదండలు అందించడానికి చైనా సంసిద్ధమవుతోంది. అయిదోతరం స్టెల్త్ ఫైటర్ జెట్లను నలభై వరకు చైనా పాకిస్తాన్‌కు అందించడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి తోడు బంగ్లాదేశ్ కూడా చైనా సాయం కోరుతోంది. సరిహద్దుల్లో పొంచి ఉన్న ఈ ముప్పును బలంగా ఎదుర్కోవడానికి భారత్ నిరంతరం అప్రమత్తం కావలసిన సమయం ఏర్పడింది. రణవ్యూహాలే కాదు, దానికి తగిన అత్యంత ఆధునిక ఆయుధాలను సమకూర్చుకోవడంలో వెనుకబడరాదు. అత్యాధునిక యుద్ధవిమానాలు మనకు తగినంత లేనందున వాయుసేన పోరాటంపై ఆమేరకు ప్రభావం చూపుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆయుధాల ఒప్పందాలు కుదిరి ఏళ్లు గడుస్తున్నా సమయానికి ఆయుధాలు సరఫరా కావడం లేదని సాక్షాత్తు ఎయిర్ చీఫ్ మార్షల్ (ఎసిసీఎం) అమర్ ప్రీత్ సింగ్ ఇటీవల కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలోనే ఆందోళన వ్యక్తం చేశారంటే రక్షణ ఆయుధాల సంపత్తిలో మనం ఏ స్థితిలో ఉన్నామో ఆలోచించాల్సిందే. ఉదాహరణకు తేజస్ ఫైటర్ జెట్ల కోసం 1984 లోనే సన్నాహాలు జరిగితే, 2016 నాటికి వాయుసేనకు తొలిసారి తేజస్ సమకూరింది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు తమ దేశాల భద్రతకు గగనతలం లోనే ఇనుప గోడలు కట్టుకుంటున్న చర్యలను గమనించాలి. చైనా, పాకిస్థాన్ దేశాల బారినుంచి మనం రక్షించుకోవాలంటే మన వైమానిక దళంలో కనీసం 42 స్క్వాడ్రన్లు ఉండాలని రక్షణ రంగ అధికార యంత్రాంగా అంచనాగా సూచిస్తోంది. ఒక్కో స్క్వాడ్రన్‌లో 18 వరకు యుద్ధ విమానాలు ఉంటాయి. ఇప్పుడు మనకు 31 స్క్వాడ్రన్లే అందుబాటులో ఉన్నాయని తెలుస్తోంది. ప్రస్తుత అవసరాలకు తగినట్టు ఆయుధాల సమీకరణలో ప్రభుత్వం జాప్యం లేకుండా ముందుచూపుతో వ్యవహరించడం అవసరం .